
# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 2 | సంచిక : 292 | ఎడిటర్ : వి. శ్రీనివాసరావు | పేజీలు :8 | మంగళవారం 13 జనవరి 2026

# పోలవరం అద్భుతమైన ప్రాజెక్టు

## తెలంగాణ ప్రాజెక్టులకు నేనెప్పుడూ అడ్డు చెప్పలేదు

- రాష్ట్ర ప్రజల ఆశలను నిలబెట్టాం.. వారిలో విశ్వాసాన్ని మళ్లీ కల్పించాం
- సూపర్‌సిక్స్ ద్వారా సంక్షేమం, అభివృద్ధిని వేగంగా చేయగలిగాం
- ఈ ఏడాది కూడా మరింత కష్టించి పని చేద్దాం
- అమరావతిని శ్మశానం, ఎడారి అని గతంలో హేళన చేశారు
- అభివృద్ధిలో రైతులను భాగస్వాములను చేస్తున్నాం
- భోగాపురం ఎయిర్‌పోర్టును త్వరలోనే జాతికి అంకితం చేస్తాం

**అమరావతి**


రాష్ట్ర ప్రజల ఆశలను నిలబెట్టామని.. వారిలో విశ్వాసాన్ని మళ్లీ కల్పించామని సీఎం చంద్రబాబు అన్నారు. 2025 ఏడాది మంచి ఫలితాలను ఇచ్చిందని చెప్పారు. విధ్వంసమైన వ్యవస్థల నుంచి సుపరిపాలనను గాడిలో పెట్టామన్నారు. సూపర్‌సిక్స్ ద్వారా సంక్షేమం, అభివృద్ధిని వేగంగా చేయగలిగామని.. ఈ ఏడాది కూడా మరింత కష్టించి పని చేద్దామన్నారు. సచివాలయంలో మంత్రులు, కార్యదర్శులతో సీఎం సమీక్ష నిర్వహించారు. జీఎస్‌డీపీ, ఆర్టీజీఎస్, పట్టాదారు పాస్ పుస్తకాలు తదితర అంశాలపై చర్చించారు. తల్లికి వందనం ద్వారా 67 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.10,090 కోట్లు జమ చేశామని సీఎం అన్నారు. స్త్రీశక్తి పథకం ద్వారా 3.5కోట్ల మంది మహిళలు ప్రయాణాలు చేశారని.. దీనికోసం ఇప్పటి వరకు రూ.1,114 కోట్ల వ్యయం చేశామని చెప్పారు. అన్నదాత సుఖీభవ కింద 46లక్షల మంది రైతులకు రూ.6,310 కోట్లు ఖాతాల్లో వేశామని వివరించారు. ఏడాదిన్నరలో 50వేల కోట్ల మేర పింఛన్లు అందించడంతో సంక్షేమంలో కొత్త మైలురాయిని సాధించామని సీఎం పేర్కొన్నారు. అమరావతిని శ్మశానం, ఎడారి అని గతంలో హేళన చేశారని.. కానీ ఇదో స్ఫూర్తిదాయక - మిగతా3లో

## గడ్కరీ వేగం అందరికీ తెలుసు...

- ఆయన నాయకత్వంలో ఈ రికార్డు గర్వకారణం: సీఎం చంద్రబాబు
- బెంగళూరు-విజయవాడ కారిడార్‌కు 4 గిన్నిస్ రికార్డులు
- 5 రోజుల్లో 52 కి.మీ. 6 లేన్ల రహదారి నిర్మించి అరుదైన ఘనత
- కేంద్ర మంత్రి గడ్కరీ, నిర్మాణ సంస్థకు సీఎం చంద్రబాబు అభినందనలు
- అమరావతి-బెంగళూరు రోడ్డుగా పేరు పెట్టాలని ముఖ్యమంత్రి సూచన

## దేశీ బుల్లెట్‌లో రాకెట్!





## రిస్క్ తీసుకుంటేనే ఉన్నత స్థానం

- యువత రిస్క్ తీసుకోవడానికి ఏమాత్రం వెనకాడకూడదు
- మీ విజయం దేశాన్ని కొత్త శిఖరాలకు చేరుస్తుంది
- 2047 వికసిత్ భారత్ ప్రయాణం దేశ అభివృద్ధికి ఎంతో కీలకం
- ప్రస్తుతం స్కిల్ డెవలప్‌మెంట్ సెక్టార్‌లో అనేక మార్పులు తెచ్చామని ఐఐటీలను కూడా అప్‌గ్రేడ్ చేస్తున్నాం

## అమరావతిలో జోరుగా రెండో విడత

# ల్యాండ్ పూలింగ్

- కర్లపూడిలో ప్రారంభం
- కర్లమూడి, లేమల్లె తదితర గ్రామాల్లో ల్యాండ్ పూలింగ్ ప్రారంభం
- మంత్రి నారాయణ, ఎమ్మెల్యే ప్రవీణ్‌లను ఘనంగా స్వాగతించిన స్థానికులు
- తమ గ్రామాలను ఎంపిక చేసినందుకు సీఎంకు ధన్యవాదాలు తెలిపిన గ్రామస్థులు



**అమరావతి**

ఏపీ రాజధాని అమరావతి రెండో దశ ల్యాండ్ పూలింగ్ ప్రక్రియ ఊపందుకుంటోంది. ఈరోజు పల్నాడు జిల్లాలోని పెదకూరపాడు మండలం కర్లపూడి - లేమల్లె గ్రామాల్లో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి మంత్రి నారాయణ ఈ ప్రక్రియను అధికారికంగా ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తో కలిసి నారాయణ రైతుల నుంచి అంగీకార పత్రాలు స్వీకరించారు. తమ వద్దకు వచ్చిన మంత్రి, ఎమ్మెల్యేలకు స్థానికులు ఘనస్వాగతం పలికారు. పూలమాలలు, శాలువాలతో స్వాగతించారు. తమ గ్రామాలను ఈ ప్రాజెక్టుకు - మిగతా3లో



## వైసీపీ విష ప్రచారం చేస్తోంది

- గోబెల్స్ కాదు... ఇక 'జగన్ బెల్స్' అని పిలవాలేమో!
- భక్తుల మనోభావాలపై జగన్మోహన్ రెడ్డి దండయాత్ర చేస్తున్నారన్న మంత్రి పార్థసారథి
- రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా వైసీపీ విష ప్రచారం చేస్తోందని ఆరోపణ
- తిరుమలలో మద్యం సీసాల కుట్రను సీసీ కెమెరాలు బట్టబయలు చేశాయని వెల్లడి
- స్వామిని నల్లరాయి అన్న భూమన ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని ఎద్దేవా
- లడ్డూ నెయ్యిలో అవినీతిపై విచారణ జరుగుతోందని, త్వరలో నిజాలు బయటపడతాయని వెల్లడి



## ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ

- ఈసీకి మరోసారి మమతా బెనర్జీ లేఖ
- 2002 నాటి ఓటర్ల జాబితా డిజిటలైజేషన్ ప్రక్రియలో లోపాలు చోటు చేసుకున్నాయని ఆరోపణ
- నిజమైన ఓటర్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్న మమతా బెనర్జీ
- ఎస్ఐఆర్ ప్రారంభమైనప్పటి నుంచి ఈసీకి ఇది ఐదో లేఖ



## మిత్రుల మధ్య విభేదాలు సహజమే..

- అందుకే ట్రంప్-మోదీ మధ్య దూరం!: అమెరికా రాయబారి
- ట్రంప్, మోదీ మధ్య స్నేహబంధం నిజమైందేనన్న అమెరికా రాయబారి
- ప్రపంచంలోనే భారత్ అతిపెద్ద దేశమన్న సెర్గియో గోర్
- రెండు దేశాల సత్సంబంధాలకు వాణిజ్యం చాలా కీలకమని వ్యాఖ్య



## అత్యాధునిక టెక్నాలజీతో అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు

- ఎన్‌హెచ్ఏఐపై నితిన్ గడ్కరీ ప్రశంసలు
- బెంగళూరు-కడప-విజయవాడ ఎకనామిక్ కారిడార్ నిర్మాణంలో 4 గిన్నిస్ రికార్డులు
- నూతన సాంకేతికతతో అద్భుతంగా నిర్మించారన్న గడ్కరీ
- ఈ రికార్డులు దేశానికి, ఏపీకి గర్వకారణమన్న చంద్రబాబు

# ప్రజా ఉద్యమాలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధ చర్యలు ఆపాలి.

ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్):

అనకాపల్లి జిల్లా రైతు నాయకుడు ఎం.అప్పలరాజు పై అక్రమంగా పెట్టిన పిడి చట్టాన్ని ఎత్తివేయాలి.ఇనుమూరు గిరిజన రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి. ఏలూరు కలెక్టరేట్ ముందు ధర్నా ఏలూరు రాష్ట్రంలో ప్రజా ఉద్యమాలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధ చర్యలు ఆపాలని అనకాపల్లి జిల్లా రైతు నాయకుడు ఎం.అప్పలరాజు పై అక్రమంగా పెట్టిన పిడి చట్టాన్ని ఎత్తివేసి జైలు నుండి విడుదల చేయాలని, బుట్టాయగూడెం మండలం ఇనుమూరు గిరిజన రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ రైతు, వ్యవసాయ కార్మిక, కార్మిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఏలూరు కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ప్రజా ఉద్యమాలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్బంద చర్యలు ఆపాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.రవి, జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డిఎన్ విడి ప్రసాద్ మాట్లాడారు. అనకాపల్లి జిల్లా రైతు నాయకుడు ఎం. అప్పలరాజుపై రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా పి.డి.చట్టం పెట్టి 2025 డిసెంబర్ 24 నుండి విశాఖ సెంట్రల్ జైలు నిర్బంధించిందని చెప్పారు.గంజాయి వ్యాపారులు, మానవ అక్రమ రవాణా చేసే వ్యక్తులు, భూ కబ్జాదారులు, గూండాలు, రౌడీలపై పెట్టాల్సిన పీ.డీ. చట్టాన్ని రైతు నాయకుడు ఎం. అప్పలరాజు పై ప్రయోగించి జైల్లో నిర్బంధించటం రాష్ట్ర ప్రభుత్వ నియంతృత్వ చర్యకు నిదర్శమని విమర్శించారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్యపేట ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న బల్క్ డ్రగ్స్ వల్ల సముద్ర తీర ప్రాంతం కాలుష్య కారకంగా మారుతుందని, మత్స్య సంపద దెబ్బతింటుందని మత్స్యకారులు ఉపాధి కోల్పోతారని అన్నారు. ప్రజలు, రైతుల ఆమోదం లేకుండా వ్యవసాయ భూములను పరిశ్రమల నిర్మాణానికి తీసుకోకూడదని 2013 భూసేకరణ చట్టం చెపుతున్నదని గుర్తు చేశారు.చట్ట విరుద్ధంగా మిట్టల్ స్టీల్ పరిశ్రమ కొరకు, నిస్సాన్ స్టీల్ కొరకు వ్యవసాయ యోగ్యమైన రైతుల భూములను బలవంతంగా తీసుకోవడాన్ని రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు వ్యతిరేకిస్తున్నారన్నారు. వారికి అండగా నిలబడి పోరాడుతున్న రైతు నాయకుడు అప్పలరాజు పై ప్రభుత్వం పి.డి. చట్టాన్ని ప్రయోగించిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య పద్దతిలో ప్రజల అభ్యంతరాలను స్వీకరించి పరిష్కరించే దిశగా కాకుండా నిరంకుశంగా నిర్బంధాలను ప్రయోగించి ప్రజా ఉద్యమాలను అణిచివేయాలని చూడడం అవివేకమన్నారు. ఇది ఏ మాత్రం సరైనది కాదన్నారు. అప్పలరాజు విషయంలో రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కును, చట్టం పరిధిలో శాంతియుతంగా నిరసన తెలియజేసే హక్కును రాష్ట్ర ప్రభుత్వం పీడి చట్టం ప్రయోగించడం ద్వారా కాలరాస్తోందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ వైఖరిని మానుకోవాలని కోరారు. అప్పలరాజు పై పెట్టిన పీ.డీ. చట్టాన్ని రద్దు చేయాలని, జైలు నుండి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బుట్టాయిగూడెం మండలం ఇనుమూరు గ్రామంలో గిరిజన రైతుల సాగులో ఉన్న భూములలో వేసిన మొక్కజొన్న ఇతర పంటలను రెవిన్యూ, పోలీస్ అధికారులు ధ్వంసం చేయడమే కాకుండా మగ పోలీసులు గిరిజన మహిళలను జాకెట్లు చింపి చేయి పట్టుకుని పక్కకు




లాగి వేయడం అత్యంత దుర్మార్గమన్నారు. పైగా ఇనుమూరు గిరిజనులపైనే తప్పుడు కేసు నమోదు చేశారని చెప్పారు. విద్యార్థుల సమస్యలపై పోరాడుతున్న విశాఖపట్నం లో విద్యార్థి సంఘాల కార్యకర్తలపై రౌడీ షీట్ ఓపెన్ చేయడం తగదన్నారు. అనకాపల్లి జిల్లా రైతు నాయకుడు అప్పలరాజు పై పెట్టిన పి. డి. చట్టం, ఏలూరు జిల్లా ఇనుమూరు గిరిజనులపై అక్రమంగా పెట్టిన కేసులు, విద్యార్థులపై పెట్టిన రౌడీషీట్ అన్నింటిని ఎత్తివేయాలని, ప్రజా ఉద్యమాలపై నిర్బంధాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు, జిల్లా నాయకులు కోన శ్రీనివాసరావు, సిరి బత్తుల సీతారామయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గూడెల్లి వెంకట్రావు, ఎం. జీవరత్నం, శేషపు మహంకాళీ రావు, సిఐటియు నాయకులు పంపన రవికుమార్, మంచెల్ల ఇస్సాకు,జె. గోపి,ఐద్వా జిల్లా కార్యదర్శి ఎ. శ్యామలా రాణి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.లెనిన్, చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ పిచ్చుక ఆదిశేషు, ఇనుమూరు గిరిజన భూ పోరాట నాయకురాలు సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ మద్యం తయారీ కేసు నిందితుల రిమాండ్ పొడిగింపు

ఏపీ బ్యూరో ఇంచార్జ్ - ఉమాశంకర్ శర్మ (శుభోదయం న్యూస్) :-

సూత్ర, పాత్రధారులైన వారిని అరెస్ట్ చేయకపోవడంలో మతపులేంటి..! అన్నమయ్య జిల్లా -:- ఆంధ్ర ప్రదేశ్‌లో సంచలనం రేకెత్తించిన నకిలీ మద్యం తయారీ, విక్రయాల కేసులో నిందితులకు చుక్కెదురైంది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ మంత్రి, వైసీపీ నేత జోగి రమేశ్ సోదరులతో పాటు ఇతర నిందితుల రిమాండ్‌ను విజయవాడ ఎక్సైజ్ కోర్టు ఈ నెల 23వ తేదీ వరకు పొడిగించింది. సోమవారం రిమాండ్ గడువు ముగియడంతో ఎక్సైజ్ అధికారులు జోగి రమేశ్ సోదరులతో పాటు ఇతర నిందితులను కోర్టులో హాజరుపరిచారు. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, విచారణ కొనసాగుతున్న దృష్ట్యా రిమాండ్‌ను పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం జోగి సోదరులు విజయవాడ జిల్లా జైలులో రిమాండ్ ఖైదీలుగా కొనసాగుతున్నారు. అదేవిధంగా ఈ కేసులో ఇతర నిందితులుగా ఉన్న బాలాజీ, సుదర్శన్, తలారి రంగయ్యలను నెల్లూరు జిల్లా జైలుకు తరలించినట్లు తెలుస్తోంది. నకిలీ మద్యం దందా ద్వారా ప్రభుత్వ ఖజానాకు సుమారు కోట్ల రూపాయల మేర నష్టం వాటిల్లిందని, అద్దేపల్లి బ్రదర్స్‌తో కలిసి జోగి సోదరులు ఈ అక్రమ వ్యాపారాన్ని నిర్వహించారని ఎక్సైజ్ శాఖ అభియోగాలు నమోదు చేసింది. ఈ కేసులో ఇప్పటికే సిట్ అధికారులు కీలక ఆధారాలు సేకరించి చార్జిషీట్ దాఖలు చేసే ప్రక్రియలో ఉన్నారు. ఈ క్రమంలో నిందితుల బెయిల్ పిటిషన్లను గతంలోనే కోర్టు తిరస్కరించడం గమనార్హం. అయితే నకిలీ మద్యం తయారీలో ములకలచెరువుకు చెందిన సూత్ర పాత్రధారులను ఎందుకొదిలేసిందో అనేది పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. సూత్ర, పాత్ర దారులు తంబళ్లపల్లి టీడీపీ మాజీ ఇంచార్జ్ బహిష్కృత నేత, దాసరపల్లి జయచంద్రారెడ్డి, ఆయన బామ్మర్ది టీడీపీ నాయకుడు మంత్రి గిరిధర్ రెడ్డి లను పట్టుకోవడంలో కూటమి ప్రభుత్వం ఎందుకింత అలసత్వం వహిస్తుందోనని వైసిపి శ్రేణుల్లో అనుమానాలు తావిస్తున్నాయి. కూటమి నేతలు పక్క ప్రణాళికలతోనే వారిని విదేశాలకు పారిపోయేలా సహకరించారని వైసీపీ శ్రేణులు ఆరోపిస్తున్నారు. వాళ్ళ దేశం విడిచి ఐదు నెలలు కావొస్తున్నా ఇంతవరకు భారత్ కు ఎందుకు రప్పించలేదని వైసీపీ శ్రేణులు వాదిస్తున్నారు. ఎటువంటి తప్పు చేయని జోగి బ్రదర్స్ జోగి రమేష్, రాములపై నేరం మోపి జైలు శిక్ష అనుభవించేలా కూటమి



ప్రభుత్వం కక్ష సాధింపుకు పాల్పడుతోందని వైసీపీ వాళ్ళ వాదన. అసలైన సిసలైన దోషులు దాసరపల్లి జయ చంద్రారెడ్డి, మంత్రి గిరిధర్ రెడ్డి లు విదేశాల్లో విహరిస్తుంటే ఏ నేరం చేయని వాళ్ల జైలు శిక్ష అనుభవిస్తున్నారని అసలు జోగి రమేష్ కు ములకలచెరువుకు ఏం సంబంధమని ఆయన్ని కావాలనే నకిలీ మద్యం తయారీ కేసులో ఇరికించారని వైసీపీ శ్రేణులు మండిపడుతున్నారు. కూటమి నేతలకు చిత్తశుద్ధి ఉంటే నకిలీ మద్యం తయారీ కేసులో భాగస్వాములైన దాసరపల్లి జయ చంద్రారెడ్డి, మంత్రి గిరిధర్ రెడ్డిలను అరెస్టు చేయాలని వైసీపీ శ్రేణులు వాదిస్తున్నారు..

# గడికోట శ్రీకాంత్ రెడ్డి సుడిగాలి పర్యటన..పలు గ్రామాల్లోని ప్రజలతో మమేకమై సమస్యల పరిష్కారానికి కృషి

ఏపీ బ్యూరో ఇంచార్జ్ - ఉమాశంకర్ శర్మ (శుభోదయం న్యూస్) :-

అన్నమయ్య జిల్లా -:- చిన్నమండ్యం మండల కేంద్రమైన కేసాపురం, రెడ్డివారిపల్లె గ్రామాల్లో సోమవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి విస్తృతంగా పర్యటించారు. గ్రామాల్లోకి అడుగుపెట్టిన ఆయన్ని గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికారు. వైసీపీ శ్రేణులు బాణా సంచా పేలుస్తూ పూలు పరుస్తూ పూల హారాలతో గజమాలతో స్వాగతించారు. గ్రామాల్లో వైసీపీ శ్రేణులతో కలిసి కలియతిరిగారు. గ్రామ ప్రజలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలను ఆత్మీయంగా పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వారితో సన్నిహితంగా మెలిగారు. ప్రతి ఒక్కరిని పేరు పేరునా ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలు, ఇబ్బందులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. సమిష్టి కృషితో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయన కార్యకర్తలను కోరారు. మీకు నిరంతరం అండగా మేమున్నామంటూ భరోసా కల్పించారు. కూటమినేతల గ్రామాల్లోకి రావాలంటే భయపడుతున్న పరిస్థితి ఏర్పడిందని అదే వైసీపీ వాళ్ళు చొక్కా ఎగరేసుకొని గ్రామ ప్రజల మధ్య



వెళ్లొచ్చని శ్రీకాంత్ రెడ్డి అన్నారు. దీనికి కారణం గత ప్రభుత్వంలో వైయస్ జగన్ ముఖ్యమంత్రిగా గడపగడపకు పెన్షన్ అందిస్తూ సంక్షేమ పథకాలను ఇళ్ల వద్దకే అందించారు. ఎన్నికల హామీల్లో భాగంగా అన్ని పథకాలను అందించిన ఘనత జగన్ కే చెందుతుంది. అదే కూటమి ప్రభుత్వం అధికారాన్ని చేపట్టి 19 నెలలవుతున్నా ఇస్తానని చెప్పిన హామీలు ఇంతవరకు నెరవేర్చలేదు. గ్రామాల్లోకి వెళ్తే ఎక్కడ పథకాలు అడుగుతారోనని భయంతో కూటమి నాయకులు గ్రామాల్లోకి వెళ్లే పరిస్థితి లేదన్నారు. అటువంటి పరిస్థితిని మనం చూస్తున్నామని శ్రీకాంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.


అనంతరం మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి మామ కేసాపురం గ్రామ పంచాయితీ రెడ్డివారిపల్లె గ్రామ నివాసి రాజగోపాల్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స అనంతరం విరామం తీసుకుంటున్న సందర్భంగా ఆయనను పరామర్శించేందుకు రాజగోపాల్ రెడ్డి స్వగృహానికి వెళ్లారు. రాజగోపాల్ రెడ్డి ఆరోగ్య పరిస్థితులను అడిగి విచారించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అదే గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త సుధాకర్ రెడ్డి ఇటీవల కాలు ఆపరేషన్ చేయించుకున్నాడు. సుధాకర్ రెడ్డి ఇంటికెళ్లి ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడొద్దని అండగా మేమున్నామంటూ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమాల్లో వైఎస్ఆర్ సీపీ సీనియర్ నాయకులు ప్రేమానంద రెడ్డి, బాబు రెడ్డి, తిమ్మారెడ్డి, నిరంజన్ రెడ్డి, ఎంపీటీసీ రెడ్డెప్ప, జేసీఎస్ మండల కన్వీనర్ చుక్కా అంజనప్ప, శివారెడ్డి, నాగశేషా రెడ్డి, ఆనంద రెడ్డి, ఖాజా ఖాన్, నరేష్ నాయుడు, నర్సరీ రమణ, జయ శంకర్ రెడ్డి, వెంకట్రాయుడు, రామాంజులు రెడ్డి, సుబ్బయ్య, దశరథ తదితరులు పాల్గొన్నారు..

## ఈ బోగి మంటల్లో రాష్ట్రానికి కీడుగా మారిన రెడ్‌బుక్‌ను తగలబెట్టాలని శ్యామల పిలుపు..

**కోడిని కోసినా కేసే.. కేక్ కట్ చేసినా కేసే.. అన్నట్టుగా పాలన సాగుతోందని విమర్శలు..**

ఏపీ బ్యూరో ఇంచార్జ్ - ఉమాశంకర్ శర్మ (శుభోదయం న్యూస్) :-

అన్నమయ్య జిల్లా -:- వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, సినీ యాంకర్ శ్యామల రాష్ట్ర రాజకీయాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో అమలవుతున్నట్లు చెబుతున్న 'రెడ్‌బుక్ రాజ్యాంగం' వల్ల ప్రజలు, ముఖ్యంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారంటూ మండిపడ్డారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రతి రైతు "అన్నమో రామచంద్ర" అంటూ లబోదిబో మంటూ ఏడ్చే పరిస్థితి నెలకొందని శ్యామల ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే రెండు సంక్రాంతుల్లో ప్రజల ముఖాల్లో చిరునవ్వు కనిపించకపోవచ్చని ఆమె ఎద్దేవా చేశారు. కానీ 2029 తర్వాత వచ్చే సంక్రాంతి నాటికి ప్రతి రైతు ముఖంలో చిరునవ్వు తెచ్చే బాధ్యతను వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీసుకుంటారని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఇక ఈ బోగి మంటల్లో రాష్ట్రానికి కీడుగా మారిన రెడ్‌బుక్‌ను తగలబెట్టాలని శ్యామల పిలుపునిచ్చారు. ఈ రెడ్‌బుక్ రాజ్యాంగం పేరుతో పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, పిన్నెల్లి రామకృష్ణ రెడ్డి, జోగి రమేష్, కాకాణి గోవర్ధన్ రెడ్డి వంటి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై అక్రమ కేసులు పెట్టి అరెస్టులు చేశారని ఆరోపించారు. ఇప్పటి పరిస్థితి ఎలా ఉందంటే ఈ రెడ్‌బుక్



రాజ్యాంగంలో కోడిని కోసినా కేసే.. కేక్ కట్ చేసినా కేసే.. అన్నట్టుగా పాలన సాగుతోందని విమర్శించారు. ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి విరుద్ధంగా ప్రభుత్వ వ్యవస్థలు పని చేస్తున్నాయని ఆమె ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి పరిస్థితులకు ప్రజలే తగిన సమయంలో గట్టి సమాధానం చెబుతారని, రాష్ట్రంలో మళ్లీ న్యాయం, సంక్షేమం రావాల్సిన అవసరముందని శ్యామల పేర్కొన్నారు..

## విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల దొంగల ముఠాను అరెస్టు చేసిన పోలీసులు

ఏలూరు జిల్లా ప్రతినిధి- ప్రసాద్ (శుభోదయం న్యూస్ ):




ఏలూరు జిల్లా కామవరపు కోట మండలంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల ను పగలకొట్టి రాగి వైరు చోరీ చేస్తున్న నలుగురు ముఠా సభ్యులను అరెస్ట్ చేసిన పోలీసులు. వారి వద్ద నుండి 50,000 విలువైన 50 కేజీల రాగి, రెండు ద్విచక్ర వాహనాలు, రాగి వైర్లను చోరీ చేయడానికి ఉపయోగించే పనిముట్లు స్వాధీనం. చేసుకున్న పోలీసులు

## కోడి పందేల నిర్మూలనపై పోస్టర్ ఆవిష్కరణ..

ఏపీ బ్యూరో ఇంచార్జ్ - ఉమాశంకర్ శర్మ (శుభోదయం న్యూస్) :-



అన్నమయ్య జిల్లా -:- జిల్లాలో కోడి పందేలను పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో జిల్లా యంత్రాంగం విస్తృత అవగాహన కార్యక్రమాలను చేపడుతోంది. ఈ క్రమంలో కోడి పందేలు నిషేధం, శిక్షార్హ నేరం అనే అంశంపై రూపొందించిన అవగాహన కల్పించే పోస్టర్‌ను జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి తదితరులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ మాట్లాడుతూ కోడి పందేలు నిర్వహించడం చట్ట విరుద్ధమని, ప్రజలు ఈ అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. కోడి పందేలు వల్ల ఆర్థిక నష్టం, సామాజిక సమస్యలు తలెత్తడమే కాకుండా శాంతి భద్రతలకు ముప్పు వాటిల్లుతుందని తెలిపారు. ప్రజలు చట్టాన్ని గౌరవిస్తూ, కోడి పందేలు వంటి అక్రమాలకు సహకరించకుండా జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి మాట్లాడుతూ కోడి పందేలు నిర్వహించినా, ప్రోత్సహించినా, బెట్టింగ్ కార్యకలాపాలు సాగుతున్నా చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండి, అక్రమ కోడి పందేలపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ గుణశేఖర్ పిల్లే, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు..

## యువతకు కూటమి ప్రభుత్వం ఏమి చేసిందంటూ వైయస్ జగన్ ప్రశ్న..

**లేవండి, మేల్కొనండి. యువత తమ లక్ష్యాలను సాధించేలా ప్రయత్నించండి..**

ఏపీ బ్యూరో ఇంచార్జ్ - ఉమాశంకర్ శర్మ (శుభోదయం న్యూస్) :-



అన్నమయ్య జిల్లా -:- స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మాజీ సీఎం వైఎస్ జగన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. యువతకు కూటమి ప్రభుత్వం ఏం చేసిందంటూ వైయస్ జగన్ ప్రశ్నించారు. యువత లక్ష్యంతో, ఏకాగ్రతతో పనిచేస్తే దేశం బలపడుతుందని స్వామి వివేకానంద నమ్మారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఆయన ఇచ్చిన పిలుపును మనం స్మరిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిజంగా యువత తమ లక్ష్యాలను సాధించేలా సహకరిస్తుందా అనే ప్రశ్న తలెత్తుతోందని వాస్తవంగా ఏపీ యువత పరిస్థితి ఆందోళనకరంగా ఉందని ఫీజు రీయింబర్స్‌మెంట్ 8 త్రైమాసికాలుగా పెండింగ్ లో ఉందని వైఎస్ జగన్ పేర్కొన్నారు. ఇక విద్యా దీవెన కింద ఇవ్వాల్సిన సుమారు రూ. 4,900 కోట్లు ఇంకా చెల్లించలేదని జగన్ మోహన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వసతి దీవెన బకాయిలు సుమారు రూ. 2,200 కోట్లు పెండింగ్ లో ఉన్నాయని మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన నెలకు ₹3,000 నిరుద్యోగ భృతి, గత 2 ఏళ్లుగా చెల్లించలేదని యువత కోసం ప్రారంభించిన ఆన్‌లైన్ సర్టిఫికేషన్ కోర్సులు నిలిపివేశారని మేనిఫెస్టో హామీలను ఉల్లంఘిస్తూ, యువతను మోసం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఈ చర్యల వల్ల యువత భవిష్యత్తు మాత్రమే కాదు. రాష్ట్ర భవిష్యత్తు కూడా ప్రమాదంలో పడుతోందని కాబట్టి నేను చంద్రబాబు ప్రభుత్వాన్ని ఒక్కటే కోరుతున్నా. లేవండి, మేల్కొనండి. యువత తమ లక్ష్యాలను సాధించేలా అవసరమైన సహకారం అందించండని మాజీ సీఎం జగన్ సూచించారు..

## చనిపోయిన వేంపెంట సత్యమయ్య కుటుంబానికి సింగపూర్ నాగేశ్వరావు తరపున 5000 ఆర్థిక సహాయం అందించిన మాజీ సర్పంచ్ టేకూరి రామసుబ్బమ్మ

పాములపాడు, మండల రిపోర్టర్ - జి.సాయి కృష్ణ (శుభోదయం న్యూస్):

పాములపాడు(జనవరి-12):-



పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో చనిపోయిన పట్నం.సత్యమయ్య పార్థివ దేహానికి గ్రామ మాజీ సర్పంచ్ టేకూరి. రామసుబ్బమ్మ పూలమాలలు వేసి, నివాళులర్పించడం జరిగింది. అనంతరం మాజీ సర్పంచ్ టేకూరి. రామసుబ్బమ్మ ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి, సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు & అంతర్జాతీయ సమాజ సేవకుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు తరపున 5000/- వేల రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది. ధైర్యంగా ఉండాలని అన్ని విధాలుగా తోడుగా ఉంటామని ఆయన కుటుంబా నికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో (డిసి)వైస్ చైర్మన్ ఆల్ఫ్రెడ్, మాజీ ఉప సర్పంచ్ సత్యరాజు,మాజీ ఎంపిటిసి శివకుమార్, రాజేష్, ప్రసాద్ రత్నాకర్, కొప్పుల సుధాకర్, సురేష్, పట్నం యోసేపు, కృష్ణ, పట్నం నాగన్న, బోనపల్లె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వేపల్లిలో 358 కోట్లతో అభివృద్ధి పనులు

**: సోమిరెడ్డి**

**జిల్లావ్యాప్తంగా 500 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం**

ఏపీ స్టేట్ బ్యూరో - కృష్ణమోహన్ జనవరి 12

(శుభోదయం న్యూస్):

నెల్లూరు జిల్లాలో 500 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు సర్వేపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సోమవారం నాడు విలేకరుల సమావేశంలో తెలియజేశారు. 358 కోట్ల రూపాయలతో, సర్వేపల్లి నియోజకవర్గం లో అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. మనుబోలు మండలంలోని పిడూరు కాగితాల పూర్లో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సర్వేపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి అన్నారు 18 నెలల పాలనలో 358 కోట్ల నిధులతో అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. మల్లెపల్లెలో పంచాయతీ కార్యాలయాలతో పాటు విలేజ్ హెల్త్ క్లినిక్ల నిర్మాణాలు మొదలయ్యాయి అన్నారు. అంతేకాకుండా ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లను నిర్మించడంతోపాటు త్రాగునీటి పథకాలను అందుబాటులోకి తెస్తున్నామన్నారు. ప్రస్తుతం పారదర్శకంగా జరుగుతున్న పనులతో ఇరిగేషన్ వ్యవస్థ పూర్వవైభవం సంతరించుకుంటుందని తెలిపారు. అంతేకాకుండా ఆర్డిఎస్ఎస్ లో భాగంగా విద్యుత్ లైన్ల ఆధునికరణను సింగిల్ ఫేస్ విద్యుత్ లైన్లను త్రీఫేస్ గా మార్చడం, వంటి పనులను 70% కేంద్ర నిధులు 30 శాతం రాష్ట్ర ప్రభుత్వం నిధులతో చేపట్టడం జరిగిందన్నారు. సర్వేపల్లి నియోజకవర్గం లోని 58 పీడర్లకు గాను ఆరు పీడర్లలోను త్రీఫేస్ లైన్ లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని ఫీడర్ల పరిధిలోని పనులను త్వరితగతిన పూర్తి చేయాల్సిన బాధ్యత కాంట్రాక్టర్ల పైన అదే విధంగా అధికారుల పైన ఉందని ఆయన అన్నారు. పిడూరు, యాచవరానికి సంబంధించిన వాటిలో,160 కోట్లతో అదేవిదంగా కాగితాలపూరు పరిధిలో మూడు కోట్ల 80 లక్షలతో పనులు పూర్తి చేశామన్నారు, దీంతో ఇకపై గ్రామాలలో నిరంతర విద్యుత్ సరఫరా



కొనసాగుతుందని అన్నారు, వ్యవసాయానికి 9 గంటల పాటు విద్యుత్ సరఫరా జరుగుతుందని గ్రామాల్లో మాత్రం ఇళ్లకు నిరంతరం విద్యుత్ సరఫరా ఉండబోతుందని ఆయన వెల్లడించారు. ఇకపై విద్యుత్ కోతలతో అదే విధంగా లోవోల్టి సమస్యలతో ఎవరు ఇబ్బందులు పడనని ఈ సమస్యకు ఓటమి ప్రభుత్వం పరిష్కారాన్ని చూపించిందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఏలూరు కలెక్టరేట్ ముందు కోకో రైతుల ధర్నా

ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్

(శుభోదయం న్యూస్):

కోకో గింజలకు అంతర్జాతీయ మార్కెట్ ప్రకారం ధర చెల్లించాలి. కోకో గింజలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రైస్ పాలసీ ప్రకటించాలి రాష్ట్ర కోకో బోర్డు, కేంద్ర కోకో పరిశోధనా కేంద్రం ఏర్పాటు చేయాలి. ఏలూరు కోకో గింజలకు అంతర్జాతీయ మార్కెట్ ప్రకారం ధర చెల్లించాలని, ప్రైస్ పాలసీ ప్రకటించాలని, రాష్ట్ర కోకో బోర్డు ఏర్పాటు చేయాలని, కేంద్ర కోకో పరిశోధనా కేంద్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఏలూరు కలెక్టరేట్ ముందు కోకో రైతులు ధర్నా నిర్వహించారు. కోకో రైతులు సామూహిక రాయబార కార్యక్రమం చేపట్టి కలెక్టరేట్ లో పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారికి వినతి పత్రాలు అందజేశారు. ధర్నా సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎస్.గోపాలకృష్ణ, రాష్ట్ర అధ్యక్షులు బొల్లు రామకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పర్వతనేని సుబ్రహ్మణ్యేశ్వర రావు, పానుగంటి అచ్యుతరామయ్య, రాష్ట్ర సహాయ కార్యదర్శి గుదిబండి వీరారెడ్డి మాట్లాడారు. కోకో గింజలు కొనుగోలు సీజన్ ప్రారంభమైందని, రైతులకు అంతర్జాతీయ




మార్కెట్ ధర కంపెనీలు ఇవ్వడం లేదని చెప్పారు. కోకో గింజలకు ప్రైస్ పాలసీ లేకపోవడం వలన కంపెనీల ఇష్టా రాజ్యంగా ఆందోళన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మార్కెట్ ధరలు రైతులకు వచ్చేలా ఫార్ములా రూపొందించి ధర ప్రకటిస్తామని గత ఏడాది రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని ప్రస్తుత సీజన్ కు అమలు చేయాల్సిఉందన్నారు. ఇంతవరకు ఫార్ములా ప్రకటించకపోవడం వలన కంపెనీలు పాత పద్ధతుల్లోనే సిండికేట్ గా మారి కోకో రైతులను మోసగించే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మార్కెట్లో కిలో కోకో గింజలకు రూ.550లకు పైగా ధర ఉంటే ప్రస్తుతం కంపెనీలు రూ.400లకు కొనుగోలు చేస్తున్నాయని చెప్పారు. ప్రపంచంలో అత్యధికంగా కోకో గింజలు ఉత్పత్తి చేసే ఘనా, ఐవరీ కోస్ట్ వంటి ఆఫ్రికా దేశాలలో ప్రస్తుతం కోకో పంటకు అన్ సీజన్ అని ఆధారలనే అంతర్జాతీయ మార్కెట్లో చూపిస్తున్నారని, వారికి సీజన్ కాలంలో వచ్చిన రేట్లను ఇక్కడ అమలు చేయాల్సి ఉందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని కోకో గింజలకు ప్రైస్ పాలసీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. విదేశీ కోకో గింజలపైన, కోకో ఉత్పత్తుల పైన దిగుమతి సుంకాలు తక్కువగా ఉండటం వలన ఇబ్బడిముబ్బడిగా విదేశీ దిగుమతులు వలన దేశీయంగా రైతులు నష్టపోతున్నారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి విదేశీ కోకో గింజలు, కోకో ఉత్పత్తులపై దిగుమతి సుంకాలు పెంచాలని కోరారు. రాష్ట్ర కోకోబోర్డును, కేంద్ర కోకో పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వాలు స్పందించకపోతే కోకో రైతులను సమీకరించి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం నాయకులు పానుగంటి సుధాకర్,పి.నరేష్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు, జిల్లా ఉపాధ్యక్షులు కోన శ్రీనివాసరావు, జిల్లా సహాయ కార్యదర్శి సిరిబత్తుల సీతారామయ్య పలువురు కోకో రైతులు పాల్గొన్నారు.

## కొయ్యలగూడెం మండలంలో పశు వైద్యాధికారి బి.ఆర్ శ్రీనివాసన్ మరణం తీరని లోటు

ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్ ):



ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం పశు వైద్యాధికారి బి.ఆర్ శ్రీనివాసన్ అకాల మరణం తీరని లోటు అని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే కిరణ్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక పశువుల ఆసుపత్రిలో వైద్యాధికారిగా పనిచేస్తున్న బి.ఆర్ శ్రీనివాసన్ శనివారం విధులకు హాజరై తిరిగి వెళుచుండగా మండలంలో బయ్యనగూడెం గ్రామంలో గుండెపోటు వచ్చి మృతి చెందారని, సాటి ఉద్యోగులతో ఎంతో ఆప్యాయంగా ఉండేవారని, ఆయన మరణం తీరని లోటు అని కిరణ్ కుమార్ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఆయన చిత్రపటానికి వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు అంతా పూలమాలలు వేసి నివాళు లు అర్పించి, కొద్ది నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జె. సురేష్ బాబు, డిప్యూటీ ఎంపీడీవోలు, సతీష్, సురేష్, వెటర్నరీ , సచివాలయాల సిబ్బంది, పాల్గొన్నారు.

## మున్సి పాలిటి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

**సీడీ ఎం ఏ ను కోరిన ఎమ్మెల్యే రోషన్ కుమార్**

ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్

(శుభోదయం న్యూస్ ):



ఏలూరు జిల్లా చింతలపూడి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలంటూ శాసనసభ్యులు సొంగా. రోషన్ కుమార్ సోమవారం రాష్ట్ర సచివాలయ పరిధిలోని సి ఆర్ డి ఏ కార్యాలయం లోని సి డి ఎం ఏ శ్రీ సంపత్ కుమార్ ఐఏఎస్ ని, డిప్యూటీ సి డి ఎం ఏ శ్రీమతి అనురాధ, ఐఏఎస్ ని కలసి విజ్ఞప్తి చేశారు. మున్సిపాలిటీ అభివృద్ధికి ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ మరియు సగం లో నిలిచిపోయిన సచివాలయాల నిర్మాణం పూర్తి చేయడానికి తగిన నిధులు కేటాయించాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాటి అప్పారావు, చిట్లూరి ధర్మరాజు మరియు చిట్లూరి గంగాధర్ పాల్గొన్నారు

## లౌకిక తత్వం, సంప్రదాయాలను చాటి చెబుతున్న సంక్రాంతి సంబరాలు

ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్

(శుభోదయం న్యూస్):

ఏలూరు జిల్లా నూజివీడు రాపర్ల డాలీ డాటర్ ఆఫ్ బాలకృష్ణ ముసునూరు:తెలుగు సాంప్రదాయ పండుగ సంక్రాంతిని లౌకిక తత్వానికి ప్రతీకగా,అత్యంత వైభవంగా, అంబరాన్ని తాకేలా నిర్వహించడం ఆనంద దాయకం, నూజివీడు నియోజక వర్గానికే తలమానికం అని వేంపాడు మేజర్ కాలువ నీటి పారుదల సంఘ అధ్యక్షులు, కాట్రేనిపాడు కు చెందిన రాపర్ల బాలకృష్ణ తనయ రాపర్ల డాలీ పేర్కొన్నారు. నూజివీడు నియోజకవర్గం మీర్జాపురం లో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాలకు ఆదివారం ఆమె హాజరై, అక్కడ జరుగుతున్న రంగు రంగుల రంగ వల్లికలు, లేగ దూడల అందాల పోటీలు,కోడె గిత్తల దూకుడు ప్రదర్శనలను ఆసాంతం తిలకించి పరవశించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో తొలి సారిగా నిండైన సంక్రాంతి సంబరాలను మెండైన రీతిలో ఘనంగా నిర్వహించడం ఆనంద దాయకం అన్నారు. ఏ ప్రాంతంలో ఉన్నా సొంత ప్రాంతాలకు చేరుకొని సంక్రాంతిని సంతోషంగా జరుపు




కోవడంలో ఉన్న మజా తనివి తీరనిదని, ఆ జోష్ మళ్ళీ వచ్చే ఏడాది వరకు నిలిచి పోయే మధుర స్మృతి గా మలచిన వారధి నిర్వాహకులు సదా అభినందనీయులు అన్నారు. ఏ బేధం లేకుండా అందరికీ ఆహ్లాదకరంగా ఉల్లాసంగా, ఉత్సాహంగా సరదా-సంతోషాలతో జరుగుతున్న ఈ సంబరాలు లౌకిక తత్వానికి ప్రతీకగా, ఆనందాల హరివిల్లుగా నిలిచాయని, ఈ తరహా కార్యక్రమాలను ఆస్వాదించడం జన్మజన్మల అదృష్టం గా భావిస్తున్నాను అన్నారు. కార్యక్రమంలో పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు, పెద్దలు,పాలకులు, రాజకీయ నేతలు, మేధావులు,పశు పోషకులు,పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగ సందర్భంగా యువత జూధా క్రీడల వైపు మొగ్గుచూప రాదు ఏ ఎస్ పి సుస్మిత

ఏలూరు జిల్లా ప్రతినిధి- ప్రసాద్

(శుభోదయం న్యూస్ ):



ఏలూరు జిల్లా..లింగపాలెం మండలం లింగపాలెం గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా జరిగే జూద క్రీడల వైపు యువత వెళ్లకుండా, సాంప్రదాయ క్రీడలతో మానసిక ఉల్లాసాన్ని పొందవచ్చునని జంగారెడ్డి గూడెం ఏఎస్పీ సుస్మితా అన్నారు. సోమవారం లింగపాలెంలో ధర్మాజీగూడెం ఎస్సై వెంకన్న ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జంగారెడ్డిగూడెం ఏఎస్పీ సుస్మిత మాట్లాడుతూ అసాంఘిక కార్య కలాపాలకు దూరంగా ఉండాలని యువతకు పిలుపునిచ్చారు.రానున్న సంక్రాంతి పండుగను పురస్కరించుకొని యువతను కోడిపందాలు, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాల నుండి మళ్ళించి, క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు ధర్మాజీగూడెం పోలీసులు వినూత్న కార్యక్రమం చేపట్టటం అభినందనీయమని ఏఎస్పి అన్నారు.యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా,క్రీడా స్ఫూర్తితో పండుగ జరుపుకోవాలని చింతలపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్ అన్నారు.ఈ వాలీబాల్ టోర్నమెంట్ లో మండలంలోని పలు గ్రామాల నుండి యువత జట్లుగా ఏర్పడి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లింగపాలెం మాజీ ఎంపీపీ, లింగపాలెం సొసైటీ చైర్మన్ మోరంపూడి. మల్లికార్జునరావు, టిడిపి నాయకులు తాతిన.రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణి చేసిన ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు

త్రిపురాంతకం మండలరిపోర్టర్ గుత్తా మూర్తేయ్య(శుభోదయం న్యూస్):



తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు కాబడిన ఆర్థిక సహాయం చెక్కులను అందచేసిన దామచర్ల జనార్ధన్ రావు ఈ సందర్భముగా ఒంగోలు శాసన సభ్యులు మాట్లాడుతూ వివిధ ఆరోగ్య కారణాల రీత్యా ఆసుపత్రిల లో వైద్య సహాయం పొంది వైద్య ఖర్చులు భారమై ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న వారికి కొంత ఊరటగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లబ్దిదారులకు ఆర్థిక సహాయం మంజూరు చేయడం జరుగుతోందని, అందులో భాగంగా త్రిపురాంతకం మండలం మిట్టపాలెం గ్రామానికి చెందిన యలమర్తి అన్నపూర్ణ 30028 రూపాయల ఆర్థిక సహాయంను చెక్కు రూపంలో పంపిణి చేశారు.

## కోడి పందాల బరులు ట్రాక్టర్ తో ధ్వంసం చేసిన ఎస్సై మేడి బోయిన చిరంజీవి

ఏలూరు జిల్లా ప్రతినిధి- ప్రసాద్ (శుభోదయం న్యూస్ ):




ఏలూరు జిల్లా, ముసునూరు కోడిపందాల బరులు ధ్వంసం ట్రాక్టర్లతో బరుల దున్ని వేత ముసునూరు:సాంప్రదాయం పేరుతో కోడిపందేలు నిర్వహణకు ఏర్పాట్లు చేస్త కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్.ఐ మేడి బోయిన చిరంజీవి హెచ్చరించారు.సోమవారం ఆయన మండలంలోని చెక్కపల్లిలో ఏర్పాటు చేసిన కోడిపందాల బరిని ధ్వంసం చేశారు. మళ్లీ ఏర్పాటు చేసేందుకు వీలు లేకుండా స్తంభాలు పీకి వేయించి, ఫెన్సింగ్ తొలగించి,ట్రాక్టర్ తో దున్నించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ పండుగ పేరుతో జూద క్రీడలు, కోడి పందేలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని, ఇలాంటి అక్రమ కార్యక్రమాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో కోడిపందాలు జూద శిబిరాల నిర్వహిస్తున్నట్లు తెలిస్తే, ప్రజలు 112 కు సమాచారం అందించి,పోలీస్ శాఖకు సహకరించి, సంక్రాంతి పండుగను సాంప్రదాయ పద్ధతిలో శాంతి యుతంగా, చట్ట బద్ధంగా జరుపు కోవాలని సూచించారు.ఈ దాడిలో ఏ ఎస్ ఐ బేగ్, సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగువారి సాంప్రదాయ పండుగ సంక్రాంతి రోటరీ క్లబ్ అధ్యక్షులు మాదేటి సత్యనారాయణ

ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లా కోయిలగూడెం మండలం తెలుగువారి సాంప్రదాయ పండుగ సంక్రాంతి పండుగ అని రోటరీ క్లబ్ అధ్యక్షులు మాదేటి సత్యనారాయణ పేర్కొన్నారు. కొయ్యలగూడెం పట్టణంలో కాళింగు ల ఏరియాలో మహిళలకు రోటర్ క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ కుటుంబ సమేతంగా ఆనంద ఉత్సాహంతో జరుపుకుని పండుగ సంక్రాంతి పండుగ అని ఆయన అన్నారు. మహిళల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడం కోసం ప్రత్యేకంగా మహిళల కోసం ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఫుడ్ కమిషన్ మెంబర్ గంజిమల దేవి, సెంట్రల్ రైల్వే బోర్డ్ మెంబర్ బొల్లిన నిర్మల కిషోర్, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షురాలు సొలస గీతాకృష్ణ, రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి : సిపిఐ

మంత్రాలయం, మండలం రిపోర్టర్- రవి

(శుభోదయం న్యూస్)




మంత్రాలయం మండలంలోని పేద ప్రజలకు తక్షణమే ఇంటి స్థలాలు కేటాయించాలని సిపిఎం మంత్రాలయం మండల కార్యదర్శి హెచ్. జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వాలు మారుతున్నా పేద ప్రజల ఇంటి కల మాత్రం నెరవేరడం లేదని విమర్శించారు. మంత్రాలయం మండలంలో చాలామంది పేదలకు సొంత ఇంటి స్థలం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి పేద కుటుంబానికి మూడు సెంట్ల స్థలం కేటాయించి, ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. మండలంలో అర్హులైన పేదలను గుర్తించి ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఇంటి స్థలాలు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు.అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తాసిల్దార్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్. సుందర్ రాజు, ఎం. వీరేష్, డి. ప్రసాద్, ఎం. బాబుజి తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద ఆశయాలు యువతకు దిక్సూచి

**: మాజీ మంత్రి దేవినేని ఉమా**

మైలవరం నియోజకవర్గ ప్రతినిధి (శుభోదయం న్యూస్):




స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని (జాతీయ యువజన దినోత్సవం) టిడిపి నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని టిడిపి కార్యాలయంలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వామి వివేకానంద జీవితం సేవ, సాధన, త్యాగాల సమ్మిళితమని అన్నారు. రామకృష్ణ పరమహంస శిష్యుడిగా ఆధ్యాత్మికోన్నతిని సాధించిన స్వామి వివేకానంద, అదే సమయంలో సమాజ సేవే పరమార్థమని ప్రపంచానికి చాటారని దేవినేని పేర్కొన్నారు. "సత్యమే నా దైవం, విశ్వమే నా దేశం" అనే విశాల భావజాలంతో యువతను జాగృత పరిచిన మహానుభావుడు స్వామీజీ అని కొనియాడారు. వేదాంత సత్యాలను అరణ్యాల నుంచి జనజీవనంలోకి తీసుకువచ్చి, భారత యువతలో ఆత్మవిశ్వాసం నింపిన యుగపురుషుడని తెలిపారు.1893లో షికాగోలో జరిగిన ప్రపంచ మతసభలో భారతీయ తత్త్వాన్ని గర్వంగా ప్రపంచానికి పరిచయం చేసిన తొలి హిందూ సన్యాసి స్వామి వివేకానంద అని గుర్తు చేశారు. ఆయన వాగ్ధాటికి ముగ్ధులైన పాశ్చాత్యులు భారత సంస్కృతి గొప్పతనాన్ని గుర్తించారని అన్నారు. తిరిగి భారతదేశానికి వచ్చి రామకృష్ణ మఠాన్ని స్థాపించి యువతకు దిశానిర్దేశం చేసిన మహనీయుడిగా ఆయన నిలిచారని పేర్కొన్నారు. అభయం, అహింస, ఆనందం, అసంగత్వం వంటి గుణాలతో కూడిన జీవనమే నిజమైన ఆధ్యాత్మిక సాధన అని స్వామి వివేకానంద బోధనల సారమని చెప్పారు. నేటి యువత స్వామీజీ ఆలోచనలను ఆదర్శంగా తీసుకొని వ్యక్తిగత వికాసంతో పాటు దేశాభివృద్ధికి తోడ్పడాలని దేవినేని ఉమామహేశ్వర రావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొని స్వామి వివేకానందకు నివాళులు అర్పించారు.

## మర్యాద పూర్వక కలయిక

విశాఖ జిల్లా ప్రతినిధి - రవికుమార్ ( శుభోదయం న్యూస్ ) :




జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియమితులైన వి సతీష్ కుమార్ సోమవారం వి ఎం ఆర్ డి ఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ ని మర్యాదపూర్వకంగా కలిసారు. ఎం వి పి కాలనీ లోని వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ క్యాంప్ కార్యాలయంలో సతీష్ కుమార్ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ ని కలిసి, సత్కరించారు. ఈ నెల 23 న జరిగే తన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు.

## కంబాలదీన్నే టిడిపి నూతన క్యాలెండర్ను ఆవిష్కరించిన టిడిపి నాయకులు

పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్):



కంబాలదిన్నె గ్రామంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయము నందు కంబాలదిన్నె పంచాయితీ తెలుగుదేశం పార్టీ క్యాలెండర్ ఆవిష్కరించిన ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ పామూరు మండల టిడిపి అధ్యక్షులు బొల్లానరసింహారావు మోపాడు రిజర్వాయర్ చైర్మనచుంచు కొండయ్య గ్రామ కమిటీ అధ్యక్షులు మన్నం రమణయ్య ఆవిష్కరించినారు ఈ కార్యక్రమంలో పామూరు టౌన్ ఉపాధ్యక్షులు కోటిరెడ్డిపామూరు కస్టర్ కో కన్వీనర్ గోళ్ల వీరబాబు మాజీ సర్పంచ్ గోళ్ల మాల్యాద్రికంబాలదిన్నె తెలుగు యువత అధ్యక్షులు ఏలూరి మాధవరావు గోళ్ల వీరాంజనేయులుమాజీ ఎంపీటీసీ గోళ్ల కొండయ్య పొన్నగంటి రాజేంద్ర ఓరుగంటి జయరాం గోళ్ల శీను సనమూరి ఆదిలక్ష్మమ్మ సనమూరి వెంకటేశ్వర్లు నల్లపోతుల శీను ఏలూరి మహేశ్వరరావు గోళ్ళ మాల కొండయ్య గోళ్ల మహేష్ పొన్నగంటి కొండలరావు కాకర్ల నర్సింహం కొండ మాలకొండయ్య మరియు టిడిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న గూడూరి ఎరిక్షన్ బాబు

ఎర్రగొండపాలెం, మండల్ రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్):



యర్రగొండ పాలెం పట్టణంలోని తహాశీల్దారు కార్యలయ ఆవరణలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఎన్టీఆర్ కళా పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను తెలుగుదేశం పార్టీ నియోజక వర్గ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ప్రారంభించారు. ఈ పోటీల్లో 54 టీములు పాల్గొన్నాయని మొదటి బహుమతిగా రూ. 15 ,116 వేలు, రెండవ బహుమతిగా రూ. 10,116 వేలు, మూడో బహుమతిగా రూ.5116 వేలు, ఇస్తామని కమిటీ నిర్వహ కులు చీదేళ్ళ నాగేశ్వరరావు తెలిపారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి ఏయంసీ చైర్మన్ చేకూరి సుబ్బారావు టీడీపీ మండల కన్వీనర్ చిట్యాల వెంగల్‌రెడ్డి పేరం రమణరెడ్డి మాగూలూరి వెంకటేశ్వర్లు కేశినేనిపల్లి మల్లిఖార్జున పాల్గొన్నారు.

# నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు





**: ఎస్సై అభిమన్యు..**

నందిగామ (శుభోదయం న్యూస్):

వీరులపాడు మండలం దాచవరం గ్రామంలో సంక్రాంతి సంబరాల పేరిట కొందరు భారీ కోడి పందాలు బరులు ఏర్పాటు చేశారు.వీటిని అనుమతి లేకుండా ఏర్పాటు చేసినట్లు పోలీసులకు అందిన సమాచారం తెలుసుకున్న పోలీసులు అక్కడ చేస్తున్న ఏర్పాటులను నిలిపివేయించి బరులను ధ్వంసం చేయించారు ఎస్సై అభిమన్యు.. కోడిపందేల బరులకు సిద్ధమవుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అందుకే వాటిని తొలగిం చినట్లు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు...వీరులపాడు ఎస్సై అభిమన్యు...

# శ్రీ స్వామి వివేకానంద జయంతోత్సవాలు అంగరంగ వైభవంగా

విశాఖ జిల్లా ప్రతినిధి - రవికుమార్ ( శుభోదయం న్యూస్ ) :



శ్రీ స్వామి వివేకానంద జయంతి సందర్భంగా వివేకానంద సంస్థ వారు వివేకానంద జయంతోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. వివేకానంద సంస్థ వారు గుడ్డ సంచులను ముద్రించడం జరిగింది. ఈ గుడ్డ సంచులలో పేద ప్రజలకు 400 మంది పేద ప్రజలకు దుప్పట్లు పంపిణీ, సంక్రాంతి సందర్భంగా బెల్లం దిమ్మలు, చెరుకులను పంపిణీ చేస్తున్నారు. ముందుగా సాంప్రదాయం నృత్యం కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించడం జరిగింది. డాన్స్ టీచర్ ఎల జాక్షి ని అభినందిస్తూ ప్రముఖుల చేతుల మీదుగా సత్కరించడం జరిగింది. ముఖ్య అతిథులుగా పోలీస్ కమిషనర్ శంకబ్రత బాచి దక్షిణా నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ, అతి చిన్న వయసులోనే విదేశాల్లో హిందూ ధర్మాన్ని వెలిగెత్తి చాటిన మహోన్నత వ్యక్తి, మానవులకు సేవ చేస్తే దైవానికి సేవ చేసినట్టే అని ఎందరికో ఆదర్శంగా నిలిచారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివేకానంద సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్.సి.ఎం.ఏ. జహీర్ అహ్మద్, ప్రేమ సమాజం అధ్యక్షులు మట్టపల్లి హనుమంతరావు, యువ నాయకుడు ద్రోణం రాజు శివాస్తవ ఒక సంక్రాంతి కనకమహాలక్ష్మి దేవస్థానం మాజీ చైర్మన్ కొల్లి సింహాచలం, రౌండ్ టేబుల్ సంస్థ సభ్యులు మక్సూద్ అహ్మద్ , ప్రముఖ సంఘ సేవకుల గోడి నరసింహ చారి, 32వ కార్పొరేటర్ కందుల నాగరాజు ఉత్తరాంధ్ర రక్ష వేదిక కన్వీనర్ శివశంకర్ , 32వ కార్పొరేటర్ కందుల. నాగరాజు ,39 వ వార్డు కార్పొరేటర్ సాధిక్, ముత్యాల పాలెం సర్పంచ్ చింతకాయల ముత్యాలు వన్ టౌన్ సీఐ మొదలైన వారు పాల్గొన్నారు.

# పులివెందుల తరువాత రెండవ పులివెందుల... యర్రగొండపాలెం

**వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికారప్రతినిధి ఆరే శ్యామల**

ఎర్రగొండపాలెం, మండల రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్):




యర్రగొండపాలెం అని పులివెందుల జగనన్నదైతే, యర్రగొండపాలెం చంద్రశేఖరన్నదని వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికారప్రతినిధి ఆరే ,శ్యామల అన్నారు. యర్రగొండపాలెం పట్టణంలో ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ నిర్వహిస్తున్న జాతీయ స్ధాయి ఎడ్లపోటీలలో భాగంగా రెండవరోజు కార్యాక్రమం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగింది , జాతీయ స్ధాయి ఎడ్లపందేల కు ముఖ్యఅతిథిగా వచ్చిన ఆరే శ్యామల సభలో ప్రసగించారు ఈసందర్భంగా అమెమాట్లాడుతు గతంలో జగనన్న ప్రభుత్వంలో వచ్చిన ప్రతి సంక్రాంతి పండుగ ప్రతి పేదవాడు రైతులు అనందంతో చేసుకున్నరని ప్రతి రైతు మోములో ఆనందం కనపడేదని ఈ దుష్టకూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత గిట్టుబాటు ధరలు లేక రైతు ముఖంలో నవ్వు కరువైపోయిందని అదేవిధంగా సంక్షేమ పధకాలడబ్బులు పేదవాడి అకౌంట్లల్లో పడక ఆగిపోవాడంతో పేదవాడి మోమున నవ్వు కరువై పోయిందని నిజమా అబద్దమా చెప్పలంటు ఎడ్లపందేల ప్రదర్శనను చూడటం కోసం వచ్చిన రైతులనే ప్రశ్నించారు నిజమే నిజమే అనే సమాదానం సభలో పాల్గొన్న జనం నుంచే రాబట్టింది. గట్టిగా రెండు సంక్రాంత్రులకు మాత్రమే కూటమి ప్రభుత్వపు దరిద్రం ఉంటుందని ఆరెండు సంక్రాంత్రులను దాటు కుంటే చాలు మళ్ళీ 2029 లో జగన్ ముఖ్యమంత్రి అయిన తరువాత వచ్చే సంక్రాంత్రి మన పాలిట వరాల సంక్రాంతిగా మారుతుందని అమె అన్నారు ...ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రకాశం జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ శ్రీ కారుమూరి వెంకట నాగేశ్వరరావు , ప్రకాశం జిల్లా పార్లమెంటు పరిశీలకులు బత్తుల బ్రహ్మానంద రెడ్డి లతో పాటు యర్రగొండపాలెం నియోజకవర్గ మరియు కొండేపి నియోజకవర్గ పరిశీలకులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రెండవ రోజు 6 పండ్ల విభాగపు పోటీలలో 12 జతలు పాల్గొన్నాయి ఈపోటీలలో గెలిచిన 9 జతలకు 9 బహుమతులను ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అందజేసారు.

## కోడి పందెల కోసం ఏర్పాటు చేసిన బరువులపై పోలీసు లు దాడులు

నందిగామ, (శుభోదయం న్యూస్):



సంక్రాంతి పండుగ సందర్భంగా నందిగామ మండల పరిధిలోని కోడి పందాల కోసం ఏర్పాటు చేస్తున్న రెండు బరువులపై సోమవారం ఉదయం నందిగామ పోలీసు లు దాడులు నిర్వహించారు ఈ పందెల ఏర్పాటు కోసం ఏర్పాటు చేసిన టెంటులను పోలీసులు తోలగించారు నందిగామ మండలం చందాపురం వద్ద మునేటి ఒడ్డున ఏర్పాటు చేసిన బరువును పోలీసులు తొలగించారు.ఈ దాడులలో నందిగామ పట్టణ ఎస్ఐ మోహనరావు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

ఏపీ స్టేట్ బ్యూరో - కృష్ణమోహన్ (శుభోదయం న్యూస్): జనవరి 12 :



నెల్లూరు జిల్లా గూడూరు పట్టణంలో భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో సోమవారం నాడు, స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరు మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో గూడూరు పట్టణంలోని స్థానిక కార్ స్టాండ్ వద్ద ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి మనోజ్ కుమార్ మాట్లాడుతూ భారతదేశం యొక్క గొప్పతనాన్ని ప్రపంచ నలుమూలలకు వ్యాపింప చేసిన ఏకైక గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద అని అన్నారు, ఆయన్ని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు యువత ముందుకు నడవాలని పిలుపునిచ్చారు, యువతకు స్వామి వివేకానంద చేసినటువంటి మార్గదర్శనం చాలామంది యువతకు ఆదర్శంగా నిలిచిందని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో బీజేవైఎం నగర అధ్యక్షుడు శివశంకర్,బీజేవైఎం నాయకులు చిన్న,వసంత్,మహేష్, ప్రణయ్, కిరణ్, నవీన్, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

## సీఐ రైతుపై చేయి చేసుకున్న సంఘటన ఖండించిన నేతి మహేశ్వరరావు

లింగసముద్రం, మండలం రిపోర్టర్ - కే సురేష్ (శుభోదయం న్యూస్ ):




ప్రభుత్వ రోడ్డు పనులు మరియు రెవెన్యూ అంశాలపై శాంతియుతంగా ప్రశ్నించిన 65 ఏళ్ల ఉన్న సీనియర్ సిటిజన్‌పై పోలీసు అధికారి దాడి చేయడం అత్యంత ఖండనీయం. చట్టపరమైన ప్రక్రియ లేకుండా, ఎలాంటి కేసు నమోదు చేయకుండా వృద్ధుడిపై చేయి చేసుకోవడం మానవ హక్కుల ఉల్లంఘనగా ఆమ్ ఆద్మీ పార్టీ తీవ్రంగా భావిస్తోంది. ఈ ఘటనపై ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో అఖిలపక్ష నాయకులతో కలిసి, బాధిత సీనియర్ సిటిజన్‌ను పరామర్శించేందుకు సోమవారం నాడు గ్రామానికి వెలిన నేతి మహేశ్వరరావు ఆమ్ ఆద్మీ పార్టీ కందుకూరు అసెంబ్లీ కన్వీనర్ మరియు సీ పి ఎం నాయకులు

## సివిఆర్ 2026 న్యూస్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

ఏపీ స్టేట్ బ్యూరో - కృష్ణమోహన్ జనవరి 12(శుభోదయం న్యూస్):



నెల్లూరు జిల్లా గూడూరు పట్టణ పరిధిలోని శ్రీ చైతన్య పాఠశాల నందు సోమవారం నాడు గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్ చేతుల మీదుగా,సివిఆర్ న్యూస్ ఛానల్ కు సంబంధించిన 2026 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివిఆర్ న్యూస్ ఛానల్ 2026 వ నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించడం చాలా సంతోషం గా ఉందన్నారు. సివిఆర్ న్యూస్ ఛానల్,ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతుందని, ఎన్నో ఉపయోగకర వార్త కథనాలను చిత్రీకరించి ఇటు ప్రభుత్వాలకు అటు ప్రజలకు వారధిగా నిలుస్తుందని తెలిపారు. ప్రజలకు మేలు జరిగే విధంగా వార్తలను అందిస్తూ, తద్వారా సమాజానికి మేలు జరిగే విధంగా వార్తలను చేరవేసే ఏకైక న్యూస్ ఛానల్ సివిఆర్ న్యూస్ ఛానల్ అని ఆయన కొనియాడారు, సివిఆర్ న్యూస్ ఛానల్ అని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సివిఆర్ న్యూస్ రిపోర్టర్ సతీష్, కడివేటి చంద్రశేఖర్,మయూరి, శ్యామ్ యాదవ్,లక్ష్మీ, విష్ణు వందన, మాధురి స్నేహలతా రెడ్డి, రమేష్, శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, రాదయ్య,డిష్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా కోడిపందాలు నిర్వహిస్తున్న వారిని అరెస్టు చేయాలి

**హ్యూమన్ రైట్స్ ప్రొడక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఉభయ రాష్ట్రాల చైర్ పర్సన్ ఖండవల్లి లక్ష్మీ హెచ్చరిక**

రాజమహేంద్రవరం: జిల్లా ప్రతినిధి రాజేశ్వరరావు (శుభోదయం న్యూస్):

హైకోర్టు తీర్పును తుంగలో తొక్కి నిబంధనలకు విరుద్ధంగా కోడిపందాలు నిర్వహిస్తున్న వారిని అరెస్ట్ చేయాలని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఉభయ రాష్ట్రాల చైర్పర్సన్, టిడిపి ఎస్సీ సెల్ మహిళా విభాగం కార్యదర్శి ఖండవల్లి లక్ష్మీ డిమాండ్ చేశారు. సోమవారం ఆమె తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ కార్యాలయంలో డీఎస్పీని కలిసి కోడిపందాలు, జూదం, గుండాటలను నివారించాలని ఎస్పీకి వినతిపత్రం సమర్పించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులు సంతోషంగా జరుపుకుంటున్నారని అయితే కోడిపందాలు, జూదం, గుండాట వంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించడం వలన మహిళలకు తమ భర్తలు దూరం అవుతున్నారని పలువురు మహిళలు తనకు ఫిర్యాదు చేశారని వివరించారు.కోర్టు నిబంధనల ప్రకారం కోళ్లకు కత్తులు కట్టకుండా పందాలు వేయాలని నిర్బంధంలో ఉన్నప్పటికీ రాజానగరం పరిధిలో కొందరు టిడిపి నాయకులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కోడిపందాలు, గుండాట నిర్వహించేందుకు ఏర్పాటు చేశారని అన్నారు. రూ 13 లక్షల కు పాట పెట్టుకుని కొబ్బరికాయలు కొట్టి కోడిపందాలు నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. రాజానగరం నియోజవర్గం బరువులను దివాన్




చెరువు గ్రామంలోని కొందరు మహిళలు తన వద్దకు వచ్చి తన భర్తలు కోడిపందాలు గుండాట నిర్వహించడం వలన వేలాది రూపాయలు అప్పుల పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిపారు. కోడి పందాలు నిర్వహించడం ఆపకపోతే మహిళలు తో కలిసి పందేలు జరిగే ప్రాంతంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు . నిబంధనలకు విరుద్ధంగా కోడిపందాలు నిర్వహిస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు.

# పచ్చని కోనసీమను సర్వనాశనం చేస్తున్న కేంద్ర

**రాష్ట్ర ప్రభుత్వాలు ..**
**కేజీ బేసిన్ సంపదలో 50% తక్షణమే అమలు చేయాలి**

రాజమహేంద్రవరం: జిల్లా ప్రతినిధి రాజేశ్వరరావు (శుభోదయం న్యూస్):



ఆంధ్రప్రదేశ్ లో వంట గ్యాస్ సిలెండర్ ను 200/– రూ కే సరఫరా చేయాలని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టి వారాంతపు సమావేశంలో అర్పిసి వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ కేంద్ర , రాష్ట్ర ను కోరారు.గతంలో పాశర్లపూడి బ్లో ఓట్, నగరం లో అగ్నికి ఆహుతి అయ్యి ప్రాణాలు కోల్పోయిన ఘటన , నేడు ఇరుసుమండ లో మరో బ్లో ఔట్ ఇలా పచ్చని కోనసీమ ను కేంద్ర రాష్ట్ర రాజకీయ అవసరాలకు , అవినీతి దాహానికి సర్వనాశనం చేస్తున్నారు . కోనసీమ నుండి లక్షల కోట్లు విలువ చేసే సంపదను దోచుకు పోతున్నారు. కోనసీమ ప్రాంతం మొత్తం పర్యావరణాన్ని విష తుల్యంగా మార్చేస్తున్నారు. గాలి నీరు కలుషితం అయ్యి ఆ ప్రాంత ప్రజలు తీవ్రమైన అనారోగ్య సమస్యలతో నిత్యం బాధలు ఎదుర్కొంటున్నారు. ఇరుసుమండలో 100 అడుగుల దాటి ఎగసి పడిన అగ్ని కీలకాలను చూసి ప్రజలు భయాందోళనలతో బిడ్డలను పుచ్చుకుని పరుగులు పెట్టారు. నిజానికి తరచూ ఈ ప్రమాదాల వెనుక ఒక పెద్ద మాఫియా ప్రమేయం దాగి వుందని అధికారులు, ప్రైవేట్ మాఫియా వ్యక్తులు కలసి దోచుకునే ప్రయత్నంలో భాగమే ఈ తరహా ప్రమాదాలకు కారణాలు కావొచ్చునని ఆయన అనుమానం వ్యక్త పరిచారు.12 వ ఆర్థిక సంఘం సిఫార్సు మేరకు కే జి బేసిన్ సంపదలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి 50% వాటాను కేటాయించమని స్పష్టమైన ఆంక్షలు ఉన్నప్పటికి అనాదిగా ఆంధ్రప్రదేశ్ కు అన్యాయం జరుగుతూనే ఉండన్నారు. ఆంధ్రుల హాక్కు హాక్కు కోసం ఆంధ్రప్రదేశ్ నుండి పార్లమెంట్ లో ప్రశ్నించే దమ్మున్న పార్లమెంటేరియన్ లేకపోవటం ఆంధ్రులు దురదృష్టంగా బావిస్తున్నారు. నాటి నుండి నేటి వరకు కోనసీమ ప్రాంతం నుండి అసెంబ్లీ పార్లమెంట్ కు ఎంపికైన ఏ ఒక్క ప్రజాప్రతినిధి ఈ ప్రాంత అభివృద్ధి కోసం హక్కుల కోసం ప్రశ్నించిన నేతలు కోనసీమ నుండి లేరన్నారు. ప్రమాదం జరిగిన తదుపరి సొల్లు ప్రకటనలతో ప్రజలను మభ్య పెట్టటమే ఈ నేతల కాలక్షేప రాజకీయాలన్నారు. కే జి బేసిన్ అవినీతి లోగల అధికారులు, ప్రైవేట్ మాఫియా సైన్యం ఇక్కడ ఖనిజ ముడిసరుకులో మత్తు భాగస్వాలుగా కొనసాగుతున్నారు. కోనసీమను అగ్ని గుండంగా మార్చటమే ఈ ప్రైవేట్ మాఫియా ప్రధాన కుట్ర అని, కోనసీమ ప్రాంతానికి అత్యంత ప్రమాదం పొంచి వుందని నిపుణులు గుర్తించాలని ఆయన అన్నారు.కోనసీమ నుండి నేటి వరకు చట్ట సభల్లో ప్రాతినిత్యం వహించిన కార్పొరేట్ వ్యాపార రాజకీయ పార్టి ల ప్రజా ప్రతినిధులు అవినీతికి బానిసలుగా మారిపోయారన్నారు. అభివృద్ధిని ప్రజల భవిష్యత్ ను భద్రతను గాలికి వదిలి అవినీతి మత్తులో జోగుతు దద్దమ్మలు వలే వారి ఉనికిని చాటుకుంటున్నార న్నారు. అధికార దుర్వినియోగం నేతల అవినీతి ప్రైవేట్ మాఫియా కే జి బేసిన్ అక్రమాలను సాశిస్తున్నాయన్నారు. కోనసీమ భూ గర్భం నుండి బంగారం పట్టుకు పోతున్నారు ఆ ప్రాంతానికి మాత్రం బూడిద కూడా మిగల్చటం లేదన్నారు ప్రమాద కరమైన కాలుష్యంతో కోనసీమ ప్రజలను అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయని ఆ కారణంగా మరణాలు సంబవిస్తున్నాయని ఆయన తీవ్ర ఆవేదన చెందారు.బావుల్లో గ్యాస్ , క్రూడాయిల్ నిల్వలు వేల కోట్ల విలువైన సంపద ఉన్నప్పటికి బావులు ఖాళీ అయిపోయినట్టు అవినీతి అధికారులు తప్పుడు నివేదికలు సమర్పిస్తున్నారని నిబంధనలకు విరుద్ధంగా త్రవ్వకాలు సాగిస్తుండటమే ఈ తరహా ప్రమాదాలకు కారణమన్నారు. ప్రైవేట్ మాఫియా రెచ్చిపోతు కోనసీమ ప్రమాదాలకు కారకులవుతున్నారు. కేజీ బేసిన్ త్రవ్వకాల కారణంగా కోనసీమ నష్టపోతుందని నేతలు అక్రమార్జనతో వందల కోట్లు దోచుకుంటున్నారని కేజీ బేసిన్ నుండి బారిగా సంపదను తరలించుకు పోతున్నారు. ఆ సంస్థ కార్యాలయాలు మాత్రం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కాకుండా చెన్నై లో పాలనా కార్యాలయం ఉండటం విడ్డరం ప్రమాదాలు జరగకుండా నిత్యం పర్యవేక్షణ కూడా నిర్వహించకపోవటం వీరి అధికార సోమరితనానికి నిదర్శనం అని కోనసీమ లో ప్రమాదాలు జరిగితే గుజరాత్, ఢిల్లీ ప్రాంతాల నుండి ప్రత్యేక బృందాలను రప్పిస్తుండటం అనేక అనుమానాలకు తావునిస్తుందని ఆయన సూటిగా ఆరోపణ చేసారు.ఖలేజా సినిమాలో ఖనిజ సంపద కోసం ఒక గ్రామాన్నే ఖాళీ చేయించే కుట్ర వలే ప్రస్తుతం కోనసీమ ప్రాంతం పై జరుగుతున్నాట్టుగా కనపడుతుందన్నారు. కొన్ని కార్పొరేట్ కంపెనీలు, ప్రైవేట్ మాఫియా, వ్యాపార రాజకీయ శక్తులు బాగుపడటం కోసం కోనసీమ ప్రజల ప్రాణాలను బలితీసుకోవటం క్షమించారాని నేరం అన్నారు. కోనసీమ నుండి విలువైన సంపద పట్టుకుపోతున్నారు. కనీసం కోనసీమ ప్రజలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఏ ప్రయోజనాలు లేకపోతున్నాయి . కోనసీమ నుండి ఇప్పటి వరకు అధికారికంగా పట్టుకు పోయిన సంపద వెలకట్టలేని లెక్కకు మించిన లక్షలు కోట్లును దోచుకు పోయారన్నారు.ఈ సభకు అర్పిసి సీనియర్ సెక్యులర్ పెండ్యాల కామరాజు అధ్యక్షత వహించారు.ఈ సమావేశంలో అర్పిసి సెక్యులర్స్ సర్వశ్రీ డి వి ఆర్ మూర్తి , సిమ్మా దుర్గారావు , కారుమూరి యుగంధర్, గుడ్ల సాయి దుర్గా ప్రసాద్ , బసా సోనియా మాసా అప్పాయమ్మ , చల్లా సాంబశివరావు కాకర్ల ప్రసాద్, చల్లా అఖిల్ సుంకర వెంకట బాస్కర రంగారావు, కందివలస రమణ కూరాకుల నాగమణి తదితరులు పాల్గొనియున్నారు ..

# కూటమి ప్రభుత్వం గిరిజనులకు అన్యాయం చేస్తుంది

**: మాజీ మేయర్ స్రవంతి భర్త జయవర్ధన్**

స్టేట్ బ్యూరో - కృష్ణమోహన్ జనవరి 12 (శుభోదయం న్యూస్):

నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ పదవికి అవిశ్వాసం ప్రకటించడం చాలా బాధాకరమని సోమవారం నాడు మాజీ మేయర్ స్రవంతి భర్త జై వర్ధన్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలోనే నాలుగు అతిపెద్ద నగరపాలక సంస్థ లో ఒకటి అయిన నెల్లూరు నగరంలో మేయర్ పదవికి అవిశ్వాస తీర్మానం ప్రకటించి వేరే వ్యక్తిని మేయర్ గా, ప్రకటించడం పట్ల ఆయన తీవ్రంగా ఖండించారు.రాష్ట్రంలో ఇప్పుడిప్పుడే రాజకీయాల వైపు అడుగుల వేస్తున్న తెగ గిరిజన తెగ, అలాంటి గిరిజన తెగలను అనగదొక్కాలని ఈ కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, ముఖ్యంగా నెల్లూరులో టిడిపి నాయకులు గిరిజన తెగలను పైకి రానివ్వకుండా రకరకాల ఇబ్బందులకు గురించేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.గత నలభై యాభై సంవత్సరాల క్రితం, యస్సి కులానికి చెందిన ఒక వ్యక్తికీ నగర మేయర్ స్థానాన్ని కట్టబెట్టడం జరిగింది. గత వైసిపి ప్రభుత్వం లో గిరిజన తెగలకు సైతం రాజకీయ రంగంలో



అవకాశాల్ని కల్పించి, వారికి గుర్తింపుని తీసుకురావడం జరిగింది. అందులో భాగంగానే గత ప్రభుత్వంలో నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ పదవికి గిరిజన తెగకు చెందిన స్రవంతిని మేయర్గా ఎన్నుకోవడం జరిగింది. ఇది దిగమింగు కోలేని నెల్లూరు రాజకీయ పెద్దలుఎలాగైనా సరే నగర మేయర్ పదవిని దక్కించుకోవాలని పలు రకాల కుట్రలు పన్నడం జరిగిందని ఆయన అన్నారు. దీంతో వారిదే పై చేయగా నిలిచి అక్రమంగా అన్యాయంగా అవిశ్వాస తీర్మానం పెట్టి నగర మేయర్ ను గద్దె దించి మరొకరికీ ఆ స్థానాన్ని కట్టబెట్టడం జరిగిందని ఆయన వాపోయారు. వెంటనే నెల్లూరు నగర పాలక సంస్థ కు ఎన్నికలు జరిపి తద్వారా నగర మేయను ఎన్నుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఉత్సాహంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

విశాఖ జిల్లా ప్రతినిధి - రవికుమార్ ( శుభోదయం న్యూస్ ) :



విశాఖ దక్షిణ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్టి, ఎన్టీఆర్ వైద్య సేవ చైర్మన్, సీతంరాజు సుధాకర్ ఆదివారం స్థానిక ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియంలో సంక్రాంతి సందర్బంగా నిర్వహించిన ముగ్గుల పోటీల కార్య క్రమంకు ముఖ్యఅతిదిగా హాజరయ్యారు. విశాఖ దక్షిణ నియోజకవర్గం తెలుగుదేశం నాయకుల ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా, ఉత్సాహంగా జరిగిన సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. 35 వ వార్డులోని మున్సిపల్ స్టేడియంలో సంక్రాంతి ముగ్గులు భోగి భోగభాగ్యములతో సంక్రాంతి ముగ్గులు, సాము గరిడి, కోలాటం ఆటలు వినోదాత్మకంగా జరిగాయి. సుమారు 200 మంది ఈ ముగ్గుల పోటీలో పాల్గొన్నారు. పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి సీతంరాజు సుధాకర్ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి కింద 15000 రెండోవ బహుమతి గా 10000 మూడవ బహుమతి కింద ముగ్గురకు 5000 వంతున, నాలుగవ బహుమతి 5000, ఐదవ బహుమతి 5000 రూపాయలు సీతంరాజు సుధాకర్ విజేతలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో 35వ వార్డు కార్పొరేటర్ ఎల్లూరి భాస్కరరావు ఇతర కార్పొరేటర్లు వీరారావు, నరసింహాచారి, కొండమ్మ,, నారాయణరావు, స్టేట్ డైరెక్టర్లు బుచ్చ రామురెడ్డి, సీఎం రమణ, వివిధ వార్డుల టీడీపీ అధ్యక్షులు, క్లస్టర్లు, కో. క్లస్టర్లు, నాయకులు కార్యకర్తలు పెద్ద యెత్తున ప్రజలు పాల్గొన్నారు.ద

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫలం ప్రయాణికులకు తప్పని కష్టాలు ప్రియాంక దండి

విశాఖ జిల్లా ప్రతినిధి - రవికుమార్ ( శుభోదయం న్యూస్ ) :



సంక్రాంతి పండుగ తెలుగు రాష్ట్రాల ప్రజలకు ప్రత్యేకం, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లో పెద్ద పండుగగా ప్రజలు జరుపుకుంటారని కాంగ్రెస్ పార్టీ విశాఖ తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ ప్రియాంక దండి అన్నారు . అత్యధికంగా హైదరాబాద్ లో పని చేసుతున్న వారు రైల్వే, బస్సుల ద్వారా సంక్రాతికి లక్షల సంఖ్యలో తమ, తమ గ్రామాలకు వస్తారు. ఆంధ్రప్రదేశ్ లో, కేంద్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం వైఫల్యం కారణంగా హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై నుండి వచ్చే వారు బస్సులు, రైళ్ల రాద్దీగా ఉండడం అదనపుగా ఏర్పాట్లు చేయకపోవడంతో పిల్లలతో వస్తున్న ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, ప్రైవేట్ ట్రావెల్స్ వారు టికెట్ ధర 5 వేలకు పైగా వసూలు చేస్తున్న ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రియాంక విమర్శించారు.

## కంది కొనుగోలు కేంద్రాలను సద్వినియోగపర్చుకోండి

**రాయదుర్గం మార్కెట్ యార్డులో కంది కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కాలవ**

రాయదుర్గం, నియోజకవర్గం రిపోర్టర్ బసవరాజు శాస్త్రి (శుభోదయం న్యూస్):



ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంది కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం పరుచుకోవాలని రైతు సోదరులందరికీ ఎమ్మెల్యే శ్రీనివాసులు సూచించారు. రాయదుర్గం మార్కెట్ యార్డ్ లో సోమవారం ఆయన కంది సేకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో మూడు ప్రాంతాల్లో కంది కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం కనీస మద్దతు ధరను రూ.8వేలు నిర్ణయించగా, బహిరంగ మార్కెట్లో క్వింటాలుకు రూ.6వేల నుంచి 6500 మాత్రమే ఉంటుందన్నారు. బహిరంగ మార్కెట్ లో కంటే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు ఆదనపు లబ్ధి చేకూరుతుందన్నారు. తెలియని దళారులకు లేకపోతే ప్రైవేట్ వ్యాపారులకు అమ్మి మోసపోకుండా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా రైతు చెల్లించే డబ్బులు సురక్షితంగా, రక్షణగా ఉంటాయని వివరించారు. ప్రస్తుత సీజన్లో నియోజకవర్గంలో 16,319 హెక్టార్ల విస్తీర్ణంలో కంది సాగు చేయగా, 16.891 టన్నుల దిగుబడి వచ్చి ఉంటుందని వ్యవసాయ శాఖ అంచనా వేసిందన్నారు. గత సంవత్సరం రూ.22 కోట్లు కంది సేకరణ ద్వారా రైతులకు పంపిణీ చేశామన్నారు. ఈ సంవత్సరం రైతుల నుంచి భారీ ఎత్తున కందులు కొనుగోలు చేయటం జరుగుతుందన్నారు. రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతో చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం వరి ధాన్యంతో పాటు మొక్కజొన్న, కందుల కొనుగోల కేంద్రాలను ఏర్పాటు చేయించడం జరిగిందన్నారు. ఈ ఏడాది గతంలో కన్నా ముందుగానే 20 పైగా ధాన్యం సేకరణ కేంద్రాలను రాయదుర్గం నియోజకవర్గంలో ఏర్పాటు చేయించి ఇప్పటి దాకా 25 వేల మెట్రిక్ టన్నులు సేకరించినట్లు తెలిపారు. రూ.61 కోట్లు రైతుల ఖాతాలకు జమా చేయించామన్నారు. రైతులకు వారం నుంచి పది రోజులోగా డబ్బు చెల్లించడానికి మార్ఫెడ్ అధికారులు ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే కాలవ వివరించారు.

# మహిళపై దాడి కేసులో నిందితుడి అరెస్టు

**పోలీసుల పనితీరును ప్రశంసించిన సీఎం చంద్రబాబు నాయుడు**

విశాఖ జిల్లా ప్రతినిధి - రవికుమార్
( శుభోదయం న్యూస్ ) :



విశాఖ మహారాణిపేట పోలీసు స్టేషన్ పరిధిలో ఓ మహిళపై జరిగిన దాడి వెనుక వాస్తవాలను ఛేదించి, 5 నిందితుణ్ని స్టేషన్ సీఐ దివాకర్ యాదవ్, సిబ్బంది అరెస్టు చేశారు. రెండు రోజుల కిందట విశాఖ, జగదాంబ ఒక థియేటర్ సమీపంలో విజయదుర్గ అనే మహిళపై ఓ వ్యక్తి దాడి చేసి, దుర్భాషలాడినట్టు ఆమె సోషల్ 3 మీడియాలో పోస్ట్ చేసిన అనంతరం పోలీసులకు సమాచారం అందించారు. దీనిపై తక్షణమే స్పందించిన మహరాణిపేట పోలీసుస్టేషన్ సీఐ దివాకర్ యాదవ్ ఈ ఘటనకు కారణమైన వ్యక్తిని వెంటనే అదుపులోకి తీసుకున్నారు. అతని మానసిక పరిస్థితి బాగోలేదని ప్రాథమిక విచారణలో తేలింది. సంఘటన సమాచారం అందిన వెంటనే పోలీసులు స్పందించి, వ్యక్తిని అదుపు లోకి తీసుకోవడం, నిందితుడి గుర్తింపు వివరాలు తెలియకపోయినా, కేసును ఛేదించడంపై బాధిత మహిళ సంతృప్తి వ్యక్తం చేశారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు స్పందించారని చెప్పారు. సదరు మహిళ స్వయంగా పోలీస్ స్టేషన్కు వెళ్లి ఆ వ్యక్తి మానసిక అనారోగ్యంతో బాధపడుతున్నారని నిర్ధారిం చుకు న్నారు. అతన్ని మానసిక ఆసుపత్రిలో చేర్పించాలని మానసిక స్థితి సరిగ్గా లేదని ప్రాథమికంగా నిర్ధారణ కోరారు. నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకో వద్దని బాధితురాలు విజ్ఞప్తి చేశారు. విశాఖలో శాంతి భద్రతలు అద్భుతంగా ఉన్నాయనేందుకు ఇది నిదర్శన మని సీఎం చంద్రబాబు పోలీసుల పనితీరును ప్రశంసించారు. ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ ప్రజల భద్రతకు కట్టుబడి పనిచేస్తోంద న్నారు. మహిళలకు రక్షణ విషయంలో దేశంలోనే విశాఖ మొదటి స్థానంలో ఉందని, భవిష్యత్లోనూ ఎటువంటి ఘటనలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని పోలీస్ ఉన్నతాధికారులకు సీఎం సూచించారు. ఇలాంటి ఘటనలపై రాజకీయం చేస్తూ, ప్రభుత్వంపై బురద జల్లాలని ప్రయత్నించేవారిపై చర్యలు తీసుకోవా లని ఆదేశించారు. విశాఖ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీస్తే సహించేది లేదని స్పష్టం చేశారు.

# స్వామి వివేకానంద చిత్ర పటానికి కంబాల ఘన నివాళులు

గోకవరం, మండల రిపోర్టర్ - శివప్రసాద్
(శుభోదయం న్యూస్):





గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. వివేకానంద చిత్రపటానికి కంబాల శ్రీనివాసరావు, పార్టీ నాయకులు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యుడుగా, వేదాంత, యోగ తత్త్వ శాస్త్రములలో అత్యంత ప్రభావము ప్రఖ్యాత, ఆధ్యాత్మిక కలిగిన వ్యక్తి అన్నారు. అమెరికా, ఇంగ్లాండ్ లో యోగ, వేదాంత శాస్త్రములను తన ఉపన్యాసములు, వాదనల ద్వారా పరిచయము చేసారన్నారు. ఎంతో మంది అతనికి శిష్యులయ్యారని, పాశ్చాత్య దేశాలలోకి అడుగు పెట్టిన మొదటి హిందూ సన్యాసి స్వామి వివేకానంద అన్నారు. అతని మరణాంతరం అతను చేసిన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని జాతీయ యువజన దినోత్సవంగా ప్రకటించిందన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ, కంబాల యువసేన అధ్యక్షులు ఉంగరాల మణిరత్నం, పెద్దాడ వెంకన్న దొర, పసల గణేష్, దేశాల నరేష్, దోసపాటి సుబ్బారావు, తాటికొండ సురేష్, మండే గౌతమ్, మండల సోషల్ మీడియా కన్వీనర్ ఆదం మణికంఠ, మందపాటి సతీష్, నందూరి దుర్గారావు, సిబ్బంది పాల్గొన్నారు...

# స్వామి వివేకానంద 163వ జయంతి సందర్భంగా పోరుమామిళ్ల వివేకానంద భవన్ లో జరిగిన కార్యక్రమం

బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి
(శుభోదయం న్యూస్):



బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల మండలంలో స్వామి వివేకానంద 163 వ జయంతి సందర్భంగా వివేకానంద భవన్ లో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన పోరుమామిళ్ల సీఐ హేమచంద్రరావు. మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి. కల్లూరి రామకృష్ణారెడ్డి గౌరవ అధ్యక్షులు. మధుసూదన్ అధ్యక్షులు. వెంకటరామిరెడ్డి. గంగయ్య మానవ హక్కుల సంఘం అధ్యక్షులు. పనింద్ర. నాగేంద్ర బిజెపి నాయకులు. కే కృష్ణారెడ్డి. టీచర్ రామ్మూర్తి. ఇంకా కమిటీ సభ్యులు ప్రముఖు లు. పాల్గొని. స్వామి వివేకానంద విగ్రహానికి పూలమానులు ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ స్వామి వివేకానంద 1863 జనవరి 12వ తారీఖున జన్మించడం జరిగిందని. ఆయన జయంతిని “జాతీయ యువజన దినోత్సవం“ గా జరుపుకోవడం జరుగుతున్నదని .ఆయన 39 సంవత్సరాలు జీవించినప్పటికీ .ఆయన యువతకు ఇచ్చిన సందేశాలు స్ఫూర్తినిస్తాయి నీ భవిష్యత్తుకు నీవే నిర్మాతవు. “లేవండి మేల్కొనండి! నీ గమ్యాన్ని చేరుకునే వరకు విశ్రమించకండి“సమస్త శక్తి మీలోనే ఉంది. మీరు ఏదైనా చేయగలరు. అన్ని సాధించగలరని విశ్వసించండి“అనే ఆయన సందేశం ప్రతి యువకునికి మార్గదర్శకం. ప్రేరణ కావాలి అవి ఆచరిస్తే చూపగలవు. భారత జాతి ఎదగాలి కండబలంతో కాదు. ఆత్మవిశ్వాసంతోనే వినాశనం అనే అజెండా కాదు .“శాంతి ప్రేమ“అనే అజెండాతో బోధించారు. “ నా సోదరీ సోదరీమణులారా! మనమందరం కష్టపడి పని చేద్దాం. సోమరిత్తనానికి ఇది సమయం కాదు. భారతజాతి భవిష్యత్తు మన శ్రమపైనే ఆధారపడి ఉన్నది. భరతమాత మనకోసం నిరీక్షిస్తుంది. లేవండి మేల్కొనండి! “సమాజంలో వినాశానికి అఘాట్యాలకు కారణం చెడ్డవారు చెలరేగిపోవడం కాదు. మంచివారు పూదాసీనంగా ఉండటమే,“కావున యువత గాంధీయవాదంతో అన్యాయాన్ని ఎదుర్కొనే పౌరులుగా తయారవ్వాలి. ప్రజాస్వామ్యంలో మునుగుడే శాశ్వతం. ఆయన చెప్పిన సూక్తులు.(1) మంచికి గల శక్తిపై సంపూర్ణ విశ్వాసం .(2) అసూయ. ద్వేషాలు విసర్జించడం. (3) మంచివారికి. మంచి చేసే వారికి చేయూతనివ్వడం. (4) మానవసేవే. మాధవసేవ. (5) నిజాయితీ. ప్రేమ .ఓర్పు మన అస్త్ర శాస్త్రాలైనప్పుడు ఈ ప్రపంచంలో ఏ శక్తి మన విజయాన్ని అడ్డుకోలేదు.(6) ఈ దేశానికి వీరుల అవసరం ఉంది అందుకే వీరందరూ వీరులుగా తయారవ్వాలి.(7) ఈ దేశం నాకేమిచ్చింది అని కాదు .ఈ దేశానికి నేనేం చేశాను తెలుసుకో. (8) అందరూ బాగుండాలి. అందులో నేనుండాలి అని అనుకోవాలి.(9) బలమే జీవనం. బలహీనతే మరణం. అని స్వామి వివేకానంద నేటి యువతకు సందేశం ఇచ్చారు. ఆయన 1902 సంవత్సరం జూలై 4వ తారీఖు మరణించడం జరిగింది.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఏర్పాటు చేసిన బద్వేల్ రెవెన్యూ డివిజన్ అధికారి చంద్రమోహన్

బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి
(శుభోదయం న్యూస్):





మండల కేంద్రంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక( రెవెన్యూ క్లినిక్) బద్వేల్ రెవెన్యూ డివిజన్ అధికారి చంద్రమోహన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించడం జరిగినది. ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజలకు భారతీయ జనతా పార్టీ మండల శాఖ సమన్వయకర్త పెద్దిరెడ్డి చంద్ర ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు సంబంధించిన సమస్యలను అర్జీలరూపంలో వ్రాసి ఆర్డీవో గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను వేను వెంటనే పరిష్కరించి ప్రజల ఆశీర్వాదం పొందాలన్నారు. ఈ మండల పరిధిలో భూ సమస్య అధికంగా ఉన్నాయని ప్రజలను కార్యాలయం చుట్టూ తిప్పు కోకుండా ప్రజలకు సమగ్రమైన సమాచారం అందించాలన్నారు. ప్రజలకు అధికారులకు మధ్య వారిదిగా భారతీయ జనతా పార్టీ పనిచేస్తుందని వారు తెలిపారు. భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రకాంతం ఈశ్వరయ్య భారతీయ జనతా పార్టీనాయకులు పోలు అంకిరెడ్డి, సుధాకర్ హుదయనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## కే.టి.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ యువజన దినోత్సవం

రాయదుర్గం, నియోజకవర్గం రిపోర్టర్
- బసవరాజు శాస్త్రి (శుభోదయం న్యూస్):




స్థానిక కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈరోజు ఎన్సిసి మరియు ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జన్మదినాన్ని జాతీయ యువజన దినోత్సవం గా జరుపుకున్నారు. స్వామి వివేకానందుని చిత్రపటానికి పూలమాలను వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డి నారాయణ మరియు జి కోదండరాములు మాట్లాడుతూ, భారతదేశంలో స్వామి వివేకానందుని పేరు తెలియని వారు ఉండరంటే అతిశయోక్తికాదని,ఆధునిక యుగపు గొప్ప ఆధ్యాత్మికవేత్తలలో స్వామి వివేకానంద గారు ఒకరని, భారతీయ సమాజానికి ఆయన అందించిన బలమైన సూక్తులు భారతీయ యువతను ఇప్పటికీ చైతన్యవంతులను చేస్తున్నాయని అన్నారు. ఆయన సూక్తులు ఉన్నంతవరకు వింటున్నంతవరకు భారతదేశం చైతన్యపూరితంగానే ఉంటుందన్న విషయాన్ని విద్యార్థులు గ్రహించాలన్నారు.1893లో చికాగోలో జరిగిన సర్వమత సమ్మేళన సభలో ఆయన చేసిన ప్రసంగాలు భారతదేశం పై పాశ్చాతులకున్న తక్కువ భావనను మార్చడంలో కీలకపాత్రను పోషించాయి. ఆధునిక యువతరానికి స్వామీ వివేకానంద యే విశ్వ జనీన ఆదర్శమని అన్నారు. ఆయన జీవితకాలం 39 సంవత్సరాల ఆరు నెలలు మాత్రమే అయినప్పటికీ స్వల్ప జీవితంలోనే ఆయన ఎన్నో సాధించారని,మానవాళి సంక్షేమానికి,అభ్యున్నతికి ఆధ్యాత్మికోన్నతికి తన యవ్వన జీవితంతోనే గొప్పగా కృషి చేసినారని, ముఖ్యంగా ఎన్. సి. సి క్యాడేట్లు, మరియు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు వారిని స్ఫూర్తిగా, ఆదర్శంగా తీసుకొని విలువల జీవితాన్ని అలవాటు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవోలు డి. నారాయణ జి. కోదండరాముల అధ్యాపకులు పాండురంగ, చంద్రశేఖర్, లైబ్రేరియన్ వెంకటేష్ సీనియర్ అసిస్టెంట్ చందన్ ఎన్. సి.సి క్యాడేట్లు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## రాయదుర్గం అభివృద్ధికి నిర్విరామ కృషి సిసి రోడ్డుకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే కాలవ

రాయదుర్గం, నియోజకవర్గం రిపోర్టర్
బసవరాజు శాస్త్రి (శుభోదయం న్యూస్):



రాయదుర్గం మున్సిపాలిటీకి వివిధ రూపాల్లో రూ.10.15 కోట్ల నిధులను మంజూరు చేయించామని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులులి పేర్కొన్నారు. రాయదుర్గం పట్టణంలోని ఒకటో వార్డులో సోమవారం ఆయన సీసీ రోడ్డు ఏర్పాటుకు భూమి పూజ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో 84పనులు ప్రారంభించి 32 పూర్తి చేయగా,మరో 42 వివిధ దశల్లో ఉన్నాయన్నారు. నేడు ఒకటవ వార్డులో రూ.9.15 లక్షల విలువైన సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశామన్నారు. రోడ్లు, డ్రైన్లు, మంచినీటి సరఫరా పైప్ లైన్ విస్తరణ, తదితర పనులు చేపట్టామన్నారు.ఇదే కాకుండా అమృత్ పథకం కింద రూ.78 కోట్లతో మంచినీటి సరఫరా కార్యక్రమం చేపట్టబోతున్నట్లు వివరించారు. రాయదుర్గం పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పట్ల పట్టణ వాసుల్లో ఆనందం వ్యక్తం వ్యక్తం అవుతుందన్నారు. పట్టణ ప్రజల అవసరాలు తీర్చడానికి, సౌకర్యాలు మెరుగుపరచడానికి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తూ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తుతొందన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కూటమి పార్టీలు మున్సిపల్ పాలక మండలి ఏర్పాటు తో మరిన్ని నిధులను తీసుకొస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## భూ సమస్య పరిష్కారం చేయండి

**రెవిన్యూ క్లినిక్ లో ఫిర్యాదు**

సిద్ధవటం, మండల విలేకరి
జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్):



రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కొరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో పలు భూ సమస్యల పరిష్కారం కొరకై రెవిన్యూ క్లినిక్ ఏర్పాటు చేశారు మండల కేంద్రమైన సిద్ధవటం తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో పలు భూ వివాద సమస్యల పరిష్కారం కొరకు రెవిన్యూ క్లినిక్ ఏర్పాటు చేశారు మాధవరం, గ్రామంలోని ఎస్ కే ఆర్ నగర్ దళిత రైతులు సర్వే నెంబర్ 937 నందు కొన్నేళ్లగా మా అనుభవంలో ఉన్న భూములను సాగు చేసుకుంటూ ఉన్నాము. దళితుల రైతులకు అన్యాయం చేస్తున్నారని రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూ భూములను అన్యాక్రాంతం చేయడానికి కుట్రపడ్డారని న్యాయం చేయాలని రెవిన్యూ క్లినిక్ లో కడప ఆర్డీవో జాన్ ఇర్విన్ కు ఫిర్యాదు చేశారు దళిత రైతులు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన మా దళిత రైతుల తలరాతలు మారలేదని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దళిత రైతుల సమస్యల కోసం కృషి చేయాలన్నారు. రెవిన్యూ క్లినిక్ లో కడప ఆర్డీవోకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశామని తెలిపారు.

# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన సబ్ ఇన్స్పెక్టర్ నాగకీర్తన శ్రీకాంత్





బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్ ):

వైయస్సార్ కడప జిల్లా అట్లూరు మండలం సీఎం గ్రౌండ్ లో సంక్రాంతిని పురస్కరించుకొని బిజి వేముల వీరారెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంటును అట్లూరు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పాపుదిప్పు మల్లికార్జున్ రెడ్డి రిబ్బన్ కట్ చేసే ప్రారంభించారు ఈ కార్యక్రమానికి అట్లూరు గోపవరం సబ్ ఇన్స్పెక్టర్లు నాగ కీర్తన శ్రీకాంత్ రెడ్డి లు హాజరై క్రికెట్ ను ప్రారంభించారు ఇప్పటికే 32 టీములు ఈ టోర్నమెంట్ లో పాల్గొంటున్నయని ఫైనల్ విజేతలకు ఈ టోర్నమెంట్లో ప్రధానంగా మూడు బహుమతులు ప్రవేశపెట్టారు మొదటి బహుమతి అట్లూరు మండల టిడిపి అధ్యక్షులు పాపుదిప్పు మల్లికార్జున్ రెడ్డి 3,11,116, రెండో బహుమతి పి రాజశేఖర్ రెడ్డి ఎన్నారై, 2,11,110. మూడవ బహుమతి బోవిల్ల విష్ణువర్ధన్ రెడ్డి 1,11,116 లను గెలుపొందిన విజేతలకు ఇవ్వనున్నట్లు టోర్నమెంట్ ఆర్గనైజర్లు తెలియజేస్తున్నారు అంతేకాకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏపీ మార్క్ఫెడ్ డైరెక్టర్, డీ,సీ,ఎం,ఎస్ చైర్మన్, మరియు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు చైర్మన్ గా సేవలందించిన దివంగత నేత పాపుదిప్పు పిచ్చిరెడ్డి జ్ఞాపకార్థం టూ వీలర్ ను మ్యాన్ ఆఫ ద టోర్నామెంట్ గా ఎన్నికైన విజేతకు అందజేయుచున్నట్లు వారు తెలిపారు.

# రబీ పంటలకు బీమా సౌకర్యం కల్పించాలి

**అఖిలభారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి**

బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్ ):

రాష్ట్ర వ్యాప్తంగా రబీ సీజన్లో సాగు చేసిన పంటలకు బీమా సౌకర్యం కల్పించాలని అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి కోరారు.సోమవారం మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డికి వినతిపత్రం అందించారు. బీమా సౌకర్యం లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారి కష్టాలను, ఇబ్బందులను చూసి ,ఇన్సూరెన్స్ కట్టడానికి డిసెంబర్ 31 వ తారీకు ఆఖరి తారీకుతో బీమా చేసుకునే అవకాశం రబీలో సాగు చేసిన పంటలకు రైతులు కోల్పోతున్నారని కానీ ప్రభుత్వం ఇంతవరకు బీమా చేసుకునే జీవో విడుదల చేయలేదన్నారు .కావున ఒక 15 రోజులు అనగా జనవరి చివరి వరకు రైతులు రబీలో సాగు చేసిన పంటలకు బీమా చేసుకునే అవకాశం కల్పించాలని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో బీమా వెబ్సైట్ ను పునరుద్ధరించాలిఅని రాష్ట్ర రెడ్డి సంఘం అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి రైతులతో కలిసి మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి కి వినితిపత్రం అందజేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద, మినుము, వేరుశనగ, సజ్జ, మొక్కజొన్న, నూవు, కొర్ర తదితర పంట బీమా కోసం దరఖాస్తు చేసుకోమని ప్రకటించినప్పటికీ ఇంతవరకు ఆ పోర్టల్ సంబంధించిన వెబ్సైట్ ధ్రువీకరించలేకపోవడం, ప్రభుత్వం ఇచ్చిన గడువు తీరిపోవడం రాష్ట్రమంతటా పలుచోట్ల ఫసల్ బీమా యోజన కింద ఇన్సూరెన్స్ కట్టలేకపోతున్నారని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉల్లి రైతులకు ఎకరాకు 20,000 నష్టపరిహారం ప్రకటించినప్పటికీ చాలామంది రైతులకి పడలేదని రైతులు పడుతున్న కష్టాలను, ఇబ్బందులను చూసి ,ఇన్సూరెన్స్ కట్టడానికి మరింత గడువు కావాలని మండల ఏవో అమర్నాథరెడ్డి కి వినితిపత్రం కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రెడ్డి



సంఘం రాష్ట్ర రైతు విభాగం ఉపాధ్యక్షులు మంచాల సుధాకర్ రెడ్డి,ఏబిఆర్ ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లదిమ్ము రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మంచాల రాజగోపాల్ రెడ్డి, తుమ్మల శివశంకర్ రెడ్డి , రైతు విభాగం నియోజకవర్గ అధ్యక్షులు మంచాల కొనిరెడ్డి, విశ్రాంత రెవెన్యూ ఇన్స్పెక్టర్ బొమ్మిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి,తదితరులు వినతిపత్రం అందించిన వారిలో ఉన్నారు.

# పీఠాధిపతి శ్రీమాన్ సుబుదేంద్ర స్వామి నాయకత్వంలో సర్వతోముఖాభివృద్ధి చెందుతున్న మంత్రాలయం

మంత్రాలయం, మండలం రిపోర్టర్ -రవి (శుభోదయం న్యూస్):

### భక్తి, సేవ, సంప్రదాయం

ఈ మూడు మూలస్తంభాలపై నిలిచిన మహాక్షేత్రం మంత్రాలయం. తుంగభద్రా నది తీరాన వెలసిన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామివారి ఆలయం నేడు దేశవిదేశాల భక్తులకు ఆధ్యాత్మిక ఆశ్రయంగా నిలుస్తోంది. ముఖ్యంగా ప్రస్తుత పీఠాధిపతి సుబుదేంద్ర స్వామి వారి దూరదృష్టి, క్రమశిక్షణ, సేవాభావంతో ఈ క్షేత్రం వేగవంతమైన అభివృద్ధి బాటలో ముందుకు సాగుతోంది.

### గురురాఘవేంద్రుల కృపతో పవిత్ర క్షేత్రం

మాధ్వ సంప్రదాయానికి మహత్తర ప్రతీకగా నిలిచిన రాఘవేంద్ర స్వామి వారి బృందావనం మంత్రాలయంలో వెలసి ఉండటం ఈ ప్రాంతానికి అపారమైన ఆధ్యాత్మిక మహిమను ప్రసాదించింది. కోరికలు నెరవేరుతాయనే అపార విశ్వాసంతో ప్రతి రోజు వేలాది మంది భక్తులు ఇక్కడికి వస్తుంటారు.

### సుభుదేంద్ర స్వామి పాలనలో అభివృద్ధి దిశగా అడుగులు.

శ్రీమాన్ సుభుదేంద్ర స్వామి పీఠాధిపత్యం చేపట్టిన తర్వాత మంత్రాలయంలో అభివృద్ధి కార్యక్రమాలు మరింత వ్యవస్థీకృతంగా ముందుకు సాగుతున్నాయి. ఆలయ పరిపాలనలో పారదర్శకత, శాస్త్రోక్త సంప్రదాయాలకు ప్రాధాన్యం, భక్తుల సౌకర్యాలే ప్రధాన లక్ష్యాలుగా ఆయన పాలన కొనసాగుతోంది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని క్యూలైన్ల పునర్వ్యవస్థీకరణ, దర్శన విధానంలో సాంకేతికత వినియోగం, ఆలయ పరిసరాల్లో పరిశుభ్రతకు పెద్దపీట వేయడం వంటి చర్యలు చేపట్టబడ్డాయి. తాగునీరు, మరుగుదొడ్లు, విశ్రాంతి మండపాలు, వృద్ధులుదివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు ఏర్పాటు చేయడం ద్వారా మంత్రాలయం ఒక ఆదర్శ ఆధ్యాత్మిక కేంద్రంగా రూపుదిద్దుకుంటోంది.



### అన్నదానం సుబుదేంద్ర స్వామి సేవాదృష్టికి ప్రతీక.

సుబుదేంద్ర స్వామి వారి పాలనలో అన్నదాన కార్యక్రమం మరింత విస్తరించింది. ప్రతిరోజూ వేలాది మంది భక్తులకు నాణ్యమైన అన్నప్రసాదం అందుతోంది. "అన్నదానం మహాదానం" అనే సూత్రాన్ని ఆచరణలో చూపిస్తూ, మతకుల భేదాలు లేకుండా అందరికీ సమానంగా సేవ అందించడం ఈ పీఠం ప్రత్యేకత. విద్య, ధర్మప్రచారం, యువతకు దిశానిర్దేశం పీఠాధిపతి మార్గదర్శకత్వంలో వేదపాఠశాలలు, సంస్కృత విద్య, మాధ్వ సిద్ధాంత ప్రచారం మరింత బలోపేతమయ్యాయి. ధార్మిక ఉపన్యాసాలు, సత్సంగాలు, ప్రవచనాలు క్రమం తప్పకుండా నిర్వహిస్తూ, యువతను ధర్మమార్గంలో నడిపించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నారు.

### భక్తుల విశ్వాసంతో ముందుకు సాగుతున్న మంత్రాలయం

ఆరాధన మహోత్సవాలు, గురురాఘవేంద్ర జయంతి వంటి పర్వదినాల్లో మంత్రాలయం భక్తులతో కిటకిటలాడుతుంది. సుభుదేంద్ర స్వామి వారి సమర్థ నిర్వహణ వల్ల ఉత్సవాలు శాంతియుతంగా, శాస్త్రోక్తంగా నిర్వహించబడుతూ భక్తుల ప్రశంసలు అందుకుంటున్నాయి. భవిష్యత్తుపై స్పష్టమైన దృష్టి ఆధ్యాత్మిక పరిరక్షణతో పాటు సామాజిక సేవ, పర్యావరణ సంరక్షణ, భక్తుల భద్రత, ఆధునిక సౌకర్యాల కల్పన వంటి అంశాలపై సుభుదేంద్ర స్వామి ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. సంప్రదాయానికి భంగం కలగకుండా, కాలానుగుణ మార్పులను స్వీకరిస్తూ మంత్రాలయం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోంది. శ్రీమాన్ సుబుదేంద్ర స్వామి వారి పీఠాధిపత్యంలో మంత్రాలయం కేవలం ఒక ఆలయంగా కాక, సేవ, సంస్కృతి, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలుస్తోంది. రాఘవేంద్ర స్వామివారి ఆశీస్సులతో, పీఠాధిపతి దూరదృష్టితో మంత్రాలయం భవిష్యత్తులో మరింత వైభవాన్ని సంతరించుకోవడం నిస్సందేహం.

## వైసీపీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి

**: ప్రదీప్ రెడ్డి.**

మంత్రాలయం, మండలం రిపోర్టర్ -రవి (శుభోదయం న్యూస్)

కర్నూలు జిల్లాలో వైసీపీను మరింత బలోపేతం చేయాలని కర్నూలు జిల్లా ఉపాధ్యక్షుడు వై ప్రదీప్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నియోజకవర్గ స్థాయిలో పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని పేర్కొన్నారు. జిల్లాలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పార్టీ సిద్ధాంతాలు ఇంటింటికీ తీసుకెళ్లాలని సూచించారు. ప్రస్తుత ప్రభుత్వం రెండేళ్ల పాలనలో ప్రజలు విసిగెత్తిపోయారని ఆయన ధ్వజమెత్తారు.రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని అన్ని విభేదాలను పక్కనపెట్టి పార్టీ విజయం కోసం సమిష్టిగా పనిచేయాలని కోరారు. ప్రతి నియోజకవర్గంలో ఐక్యతతో ముందుకు సాగితే విజయం తథ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, కార్యకర్తలు, కార్పొరేటర్లు, పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.




## మాధవరంలో శుభ్రత పరిశుభ్రత

**స్మశాన వాటికలో ముళ్ళ పొదలు తొలగింపు**

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ప్రతినిధి, శ్రీకాంత్**


సిద్ధవటం, మండల విలేకరి - జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్ ):



ప్రజా సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం కృషి చేస్తామని వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ ప్రతినిధి శ్రీకాంత్ తెలిపారు మండలంలోని మాధవరం గ్రామంలో ఆయన సోమవారం మాట్లాడుతూ ప్రజల సమస్య పరిష్కారం కొరకు రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతి కారి కృష్ణ సహకారంతో సంక్రాంతి వేడుకలు దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్మశాన వాటికలో ఉన్న కంప చెట్లు ఎక్స్ లెటర్ సహాయంతో తొలగింపు చేపడుతున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ చంద్ర, నూకల, పిచ్చయ్య, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాఘవేంద్ర గురు వైభోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

మంత్రాలయం, మండలం రిపోర్టర్ -రవి (శుభోదయం న్యూస్)



మంత్రాలయంలో కొలువైన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో ఫిబ్రవరి 18 నుండి 24 వరకు నిర్వహించనున్న శ్రీ రాఘవేంద్ర గురు వైభోత్సవం సందర్భంగా రూపొందించిన ఆహ్వాన పత్రికను శ్రీ మఠం పీఠాధిపతి శ్రీ సుభుదేంద్రతీర్థుల వారు, మేనేజర్ ఎస్ కె శ్రీనివాసరావు ఘనంగా ఆవిష్కరించారు. ఆవిష్కరణ అనంతరం ఆహ్వాన పత్రికను శ్రీ రాఘవేంద్ర స్వామివారి పాదపద్మాల వద్ద సమర్పించి, అనంతరం మంగళహారతి నిర్వహించారు. ఈ కార్యక్రమం మంత్రాలయం లోని శ్రీ క్షేత్రంలో భక్తులు, మఠం సిబ్బంది సమక్షంలో భక్తిపూర్వకంగా జరిగింది. రానున్న గురు వైభోత్సవాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నట్లు ఈ సందర్భంగా మఠం మేనేజర్ ఎస్ కే శ్రీనివాసరావు తెలిపారు.

## 81 మందికి సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

మంత్రాలయం మండలం రిపోర్టర్-రవి (శుభోదయం న్యూస్)



మంత్రాలయం టీడీపీ ఇంచార్జి కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం 9వ సారి విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో 81 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.43,96,022 విలువైన చెక్కులను టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఎన్. రాఘవేంద్రారెడ్డి, సొసైటీ ఛైర్మన్ ఎన్. రామకృష్ణ రెడ్డిలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన రాఘవేంద్రారెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు ప్రజల ఆపదల్లో అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నిరంతరం సహాయం అందిస్తున్నాం. ఇప్పటివరకు మా నియోజకవర్గంలో 250 మందికి రూ.1.59 కోట్ల ఆర్థిక సహాయం అందించాం. ఇది మా ప్రభుత్వం పేదల పట్ల చూపుతున్న సున్నితత్వానికి నిదర్శనం అని తెలిపారు.ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం నిరంతరం పేదలకు ఆర్థిక సహాయం అందిస్తోంది. ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసాన్ని మరింత పెంచుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం టిడిపి నియోజక వర్గ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

## పేద ప్రజలకు ఉచిత సేవా కార్యక్రమాలు నిర్వహించడం కంచికచర్ల లైన్స్ క్లబ్ ప్రధాన ధ్యేయం

**డిస్టిక్ అంబాసిడర్ డాక్టర్ పుల్లగూర ప్రభాకర్ రావు**

కంచికచర్ల, జనవరి 12 (శుభోదయం న్యూస్):



సమాజంలో ఉచిత సేవలు అందించడంలో కంచికచర్ల లైన్స్క్లబ్ ముందుంటుందని లయన్ డిస్టిక్ అంబాసిడర్, డాక్టర్ పుల్లగూర ప్రభాకర్ రావు పేర్కొన్నారు. లయన్ ఇంటర్నేషనల్ క్లబ్ వ్యవస్థాపకులు లయన్స్ మెల్విన్ జోన్స్ పుట్టినరోజు సందర్భంగా జిల్లా గవర్నర్ వి వి సి ఆంజనేయులు ఆదేశాల మేరకు లయన్స్ హంగర్ విక్ లో భాగంగా కంచికచర్ల నెహ్రూ సెంటర్ నందు 100 మంది పేద ప్రజలకు బిర్యానీ ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా లయన్స్ డిస్టిక్ అంబాసిడర్ డాక్టర్ పుల్లగూరప్రభాకర్ రావు మాట్లాడుతూ ఈ నియోజకవర్గంలో కంచికచర్ల లయన్స్ క్లబ్బు ద్వారా బడుగు బలహీన వర్గాల పేద ప్రజానీకానికి ప్రధానంగా విద్య, వైద్య, ఉచిత సేవా కార్యక్రమాలు అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు కాపు సంఘ నాయకులు వేమా వెంకట్రావు లయన్ క్లబ్ అధ్యక్షులు ఎం ఎస్ ఆర్ వి ప్రసాద్ లయన్స్ క్లబ్ సభ్యులు నంబూరు పెదబాబు పెద్దినీడి కోటేశ్వరరావు తాడే కోరు వెంకటప్పయ్య కాపు సంఘ నాయకులు నంబూరి నాగేశ్వరరావు దాసరి రాము గంజి దుర్గారావు పొన్నపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పదవి అలంకారప్రాయం కాదు. బాధ్యత

**గ్రామ స్థాయి నుండి పార్టీ బలోపేతం..**

ఏపీ బ్యూరో ఇంచార్జ్ - ఉమాశంకర్ శర్మ
(శుభోదయం న్యూస్) :-



అన్నమయ్య జిల్లా -:- మదనపల్లి నియోజకవర్గ పరిధిలోని నిమ్మనపల్లి మండల కేంద్రంలో మండలాధ్యక్షుడు కొమ్మేపల్లి శ్రీనివాసులు రెడ్డి అధ్యక్షతన విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మదనపల్లె నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార్ అహ్మద్, పార్టీ అబ్జర్వర్, పరిశీలకులు నూతన కాల్వ అనూష రెడ్డి, మదనపల్లె మున్సిపల్ వైస్ చైర్మన్ జింక చలపతి, పార్టీ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వజ్ర భాస్కర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు నరసింహారెడ్డి, ఉదయ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నిస్సార్ అహ్మద్ మాట్లాడుతూ పదవి అలంకార ప్రాయం కాదన్నారు. అది ఒక భాద్యత అని కష్టపడే ప్రతి కార్యకర్తకు జగన్ 2.0 లో గుర్తింపుంటుందని 2029 లో వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమన్నారు. 30 సంవత్సరాలు వైసీపీ అధికారంలో వుండే విధంగా గ్రామస్థాయి కమిటీల డిజిటలైజేషన్ ఉంటుందని నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపేతం చేయడానికి సైన్యం లాంటి చురుకైన కార్యకర్తలతో కమిటీలు ఏర్పాటు చేయడానికి కార్యచరణ రూపొందించారని చెప్పుకొచ్చారు. అనీషా రెడ్డి మాట్లాడుతూ పదవి అలంకార ప్రాయం కాదని కష్టపడి పనిచేసే విధంగా వుండాలని సూచించారు. మళ్ళీ ముఖ్యమంత్రిగా వైయస్ జగన్ నూటికి నూరుపాళ్లు అవ్వడం ఖాయమన్నారు. అందుకు పార్టీ బలోపేతం చేయడానికి ప్రత్యేక కార్యచరణ రూపొందించడం జరిగిందని వివరించారు. పునాదులు గట్టిగా వున్నప్పుడే పార్టీ బలంగా వుంటుందని గ్రామ స్థాయిలో పార్టీ బలంగా వుండడానికి కష్టపడిన కార్యకర్తలను గుర్తించి, వారికి భాద్యతలు అప్పగించే దిశగా గ్రామస్థాయిలో సమావేశమై కమిటీల ఏర్పాటు చేయడం జరుగుతోందని అనీషా రెడ్డి వెల్లడించారు. వజ్ర భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలలో పెరుగుతున్న వ్యతిరేకతను మన పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని గత ప్రభుత్వ పాలనపై ప్రస్తుత పాలనపై ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం మోసం చేసిన పథకాలను ప్రజలకు తెలియజేయాలని కోరారు. ప్రజా సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఇంటికి నగదు రూపంలో లబ్ది చేకూర్చే చర్యలు కేవలం జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం మాత్రమే చేపట్టిందని వివరించారు. ప్రజలకు ఇదే విషయాన్ని మళ్ళీ, మళ్ళీ తెలియజేయాలని వజ్ర భాస్కర్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో వలసపల్లి నాగరాజ రెడ్డి, సింగల్ విండో మాజీ చైర్మన్ రెడ్డి శేఖర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, ఎంపీపీ నర్సింహులు, వైస్ ఎంపీపీ జయప్రకాష్ రెడ్డి, రమణా రెడ్డి, రెడ్డిశేఖర్ రెడ్డి, యువ నాయకులు కొర్లకుంట దామోదర్, రవితేజ, ప్రవీణ్ కుమార్ రెడ్డి, యూనస్, హేమంత్, శశిధర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, నవాజ్, రాజన్న, మహదేవ్ రెడ్డి, నూర్ మొహిద్దీన్, పెద్ద సంఖ్యలో సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, అనుబంధ విభాగాల నాయకులు, పార్టీ వివిధ హోదా దారులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# జగన్ ఏమో అప్పులు చేస్తే రాష్ట్రం శ్రీలంక అవుతుందన్నారు

**మరి మీరు అప్పులు చేస్తే రాష్ట్రం సింగపూర్ అవుతుందా..!**

ఏపీ బ్యూరో ఇంచార్జ్ - ఉమాశంకర్ శర్మ
(శుభోదయం న్యూస్) :-



అన్నమయ్య జిల్లా -:- కూటమి ప్రభుత్వంపై మాజీ మంత్రి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్ర విమర్శలు గుప్పించారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో ఐదేళ్లలో చేసిన అప్పులతో పోలిస్తే, కూటమి ప్రభుత్వం కేవలం 18 నెలల్లోనే దాదాపు అదే స్థాయి అప్పులు చేసిందని ఆరోపించారు. జగన్ హయాంలో మొత్తం ఐదేళ్లలో రూ.3.32 లక్షల కోట్ల అప్పులు చేస్తే ఇప్పుడు కూటమి ప్రభుత్వ హయాంలో 18 నెలల్లోనే రూ.3.02 లక్షల కోట్ల అప్పులు చేశారని అంబటి రాంబాబు పేర్కొన్నారు. దీన్ని బట్టి చూస్తే జగన్ హయాంలో చేసిన అప్పుల్లో దాదాపు 90 శాతం అప్పులను కేవలం ఏడాదిన్నరలోనే చేసేశారని అంబటి రాంబాబు ఆరోపించారు జగన్ అప్పులు చేస్తే రాష్ట్రం శ్రీలంక అవుతుందని చెప్పిన వాళ్లు చంద్రబాబు అప్పులు చేస్తే రాష్ట్రం సింగపూర్ అవుతుందా అంటూ ప్రశ్నించారు. కోవిడ్ వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం రూ.69 వేల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొచ్చిందని, 90 వేలకుపైగా ఉద్యోగాలు కల్పించగలిగామని అంబటి గుర్తు చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కరెంట్ ఛార్జీలు పెంచమని హామీ ఇచ్చినా, కూటమి ప్రభుత్వ హయాంలోనే దాదాపు రూ.20 వేల కోట్ల విద్యుత్ భారం ప్రజలపై మోపారని ఆరోపించారు. అలాగే ఎన్నికల హామీలను ఇప్పటివరకు పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. ఇక డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు 'టైగర్ ఆఫ్ మార్షల్' అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేసిన అంబటి ఆయనకు అనేక సామర్థ్యాలు, కళలు ఉన్నాయని ప్రశంసించారు. అయితే పవన్‌ను అడ్డం పెట్టుకుని టీడీపీ నేతలు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. జనసేన నేతల నెత్తిన ఎక్కి టీడీపీ నేతలు ఆడుకుంటున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇక పోతే బెంగుళూరులో ఉంటూ వైఎస్ జగన్ కుట్రలు చేస్తున్నారన్న ఆరోపణలపై కూడా అంబటి స్పందించారు. జగన్‌కు ఇక్కడే శాశ్వత నివాసముందని పేర్కొన్నారు. చంద్రబాబు, లోకేష్, పవన్ కల్యాణ్‌ల శాశ్వత నివాసాలు ఎక్కడున్నాయో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. "మీరు నదీ గర్భంలో ఉన్న ఇంట్లో ఉంటున్నారా అంటూ విమర్శలు చేశారు. జగన్ ప్రతీ వారం రాష్ట్రానికి వచ్చి ప్రజలతో మమేకమవుతున్నారని తెలిపారు. టీడీపీ నేతలు కడుపు మంటతో మాట్లాడుతున్నారని, జగన్ మాత్రం స్ట్రెయిట్ పాలిటిక్స్ చేస్తారని అన్నారు. డొంక తిరుగుడు రాజకీయాలు జగన్ చేయరని స్పష్టం చేశారు. సత్తెనపల్లిలో ఆరేళ్ల పాటు ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించామని, గత ఏడాది కొన్ని పరిస్థితుల వల్ల చేయలేకపోయామని తెలిపారు. ఈ ఏడాది ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశామని, తమ సంక్రాంతి వేడుకలకు పవన్ కళ్యాణ్‌ను ఆహ్వానిస్తున్నామని చెప్పారు. మరోవైపు దైవాన్ని అడ్డం పెట్టుకుని తుచ్ఛమైన రాజకీయాలు చేస్తున్నారని చంద్రబాబుపై విమర్శలు గుప్పించారు. జగన్‌ను హిందూ వ్యతిరేకిగా ముద్ర వేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. మీ కుట్రలను వెంకటేశ్వర స్వామి కూడా క్షమించడంటూ అంబటి రాంబాబు ఘాటు వ్యాఖ్యలు చేశారు..

# తొట్టంబేడు పంచాయతీలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్) :

శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని తొట్టంబేడు మండలంలోని తొట్టంబేడు పంచాయతీ పరిధిలో బంగారమ్మ కాలనీ ప్రధాన రహదారి నుండి, డిగ్రీ కాలేజీ సమీపంలోని ఈదులగుంట, తొట్టంబేడు మండల కార్యాలయ పరిసర ప్రాంతాలు, సాయి నగర్ మెయిన్ రోడ్డు నుండి ఎంజీఎం హాస్పిటల్ వరకు జెసిబి సహాయంతో రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు తొలగించి పరిశుభ్రం చేశారు. తొట్టంబేడు మండల అధ్యక్షుడు రావెళ్ల మునిరాజు నాయుడు, ఎంపీడీవో సురేంద్రనాథ్, డిప్యూటీ ఎంపీడీవోలు గిరిధర్, భార్గవ్ సూచనల మేరకు పారిశుద్ధ్య పనులను చేస్తున్నట్లు తొట్టంబేడు పంచాయతీ సర్పంచ్ సుబ్బయ్య, పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ హరిప్రియలు అన్నారు. వారు దగ్గరుండి పనులను పర్యవేక్షిస్తున్నారు. పంచాయతీలో ఎక్కడ పారిశుద్ధ సమస్య గాని,తాగునీటి సమస్య గాని తలెత్తకుండా ఎప్పటికప్పుడు పనులను చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే పంచాయతీ పరిధిలోని అన్ని విద్యుత్ స్తంభాలకు వీధిలైట్లు కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు. సంక్రాంతి పండుగ పురస్కరించుకొని పల్లెల్లో పారిశుధ్యం పనులు, వీధిలైట్లు ఏర్పాటు చేసామని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ భీమాల భాస్కర్ ముదిరాజ్, తొట్టంబేడు మండలం టిడిపి పార్టీ ప్రధాన కార్యదర్శి




చిలుకూరు మనీ ముదిరాజ్, రామచంద్రపురం టిడిపి నాయకులు సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన బొజ్జల. రిషితా రెడ్డి, చిల్లకూరు.మణి

శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు
(శుభోదయం న్యూస్):

శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని తొట్టంబేడు మండలం నందు సీఎం సహాయనిధి చెక్కులను శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి మండల అధ్యక్షుడు రావిళ్ల. మునిరాజు నాయుడు అధ్యక్షతన సోమవారం నాడు పూడి,ఇలగనూరు కొనతనేరి, చియ్యవరం మొదలైన గ్రామాలలో సుమారు 7 లక్షల రూపాయలు వరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా తొట్టంబేడు గ్రామంలో తంగేళ్లపాలెం సింగల్ విండో చైర్మన్, భాస్కర్ ముదిరాజ్ మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో 3 లక్షల 50 వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రావిళ్ల మునిరాజు నాయుడు,చిట్టత్తూరు బాలాజీ రెడ్డి, తంగేళ్ల పాలెం సింగిల్ విండో చైర్మన్ భాస్కర్ ముదిరాజ్, తొట్టంబేడు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి చిల్లకూరు బాలసుబ్రమణ్యం, చందు తదితరులు పాల్గొన్నారు.



## కోడిపందాల బరులు ధ్వంసం చేసిన పోలీసులు...

గోకవరం, మండల రిపోర్టర్ - శివప్రసాద్(శుభోదయం న్యూస్):



తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిశోర్ ఉత్తర్వులు ప్రకారం, నార్త్ జోన్ డిఎస్పి వై. శ్రీకాంత్ పర్యవేక్షణలో కోరుకొండ సీఐ ఎస్.వీ.వీ మూర్తి ఆదేశాల మేరకు గోకవరం ఎస్.ఐ వీఎన్ పవన్ కుమార్ తన సిబ్బందితో కలిసి గోకవరం మండలంలో పలు గ్రామాలలో కోడిపందాల బరులు ఏర్పాటు చేస్తున్నట్లు గుర్తించి, సోమవారం గోకవరం మరియు కొత్తపల్లి గ్రామాలలో కోడిపందాల బరులును ట్రాక్టర్లతో దున్నించి ధ్వంసం చేసారు. సంక్రాతి సందర్భంగా గోకవరం మండలంలో ఎవరైనా కోడిపందాలు, పేకాట, గుండాట అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చట్టప్రకారమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్.ఐ పవన్ కుమార్ హెచ్చరించారు. అలాగే గ్రామాల్లో ఎవరైనా చట్ట వ్యతిరేక ఆటలాడితే తమకు సమాచారం అందించాలని, ప్రజలను కోరారు. గ్రామాలలో ప్రజలు ఎటువంటి గొడవలకు తావులేకుండా సంక్రాంతి పండుగను కుటుంబ సమేతంగా సాంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని కోరారు...

## గుప్తాను ఓదార్చిన టిడిపి నాయకులు

శ్రీకాళహస్తి,రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్):



తెలుగుదేశం పార్టీనే తన సర్వస్వం అని భావించి, పార్టీ సేవలో క్షణం తీరిక లేకుండా గడిపే నిత్య శ్రామికుడు, మనందరికీ చిరపరిచితుడు అయిన లక్ష్మీనారాయణ గుప్తా గారి మాతృమూర్తి (శ్రీమతి సుజాత గారు) నిన్నటి రోజు శివైక్యం చెందారు. సోమవారం ఉదయం గుప్తా వాళ్ళ స్వగృహం వద్ద ఉన్న సుజాత పార్థివ దేహానికి నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా తల్లిని కోల్పోయిన లక్ష్మీనారాయణ గుప్తాకు ధైర్యం చెప్పి, అతనికి పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరధాచారి, వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, క్లస్టర్ ఇన్‌ఛార్జి పేట బాలాజీ రెడ్డి, యూనిట్ ఇన్‌ఛార్జి మునిరాజా యాదవ్, తెలుగుదేశం పార్టీ నాయకులు హరి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## పాములపాడు నూతన ఎస్సై- పి.తిరుపాలు కు ఘనంగా సన్మానం చేసిన వేంపెంట గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ

పాములపాడు, మండల రిపోర్టర్ - జి.సాయి కృష్ణ (శుభోదయం న్యూస్):



పాములపాడు మండల నూతన ఎస్సై- పి.తిరుపాలు కు వేంపెంట గ్రామ సర్పంచ్- వై.మాణిక్యమ్మ, రిటైర్డ్ గవర్నమెంట్ టీచర్ వై.దానమయ్య, సింగిల్ విండో చైర్మన్ లక్ష్మీకాంతరెడ్డి లు శాలువాలు కప్పి, తీపి గుర్తులుగా స్వీట్ బాక్స్ అందించి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వేంపెంట గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ, రిటైర్డ్ గవర్నమెంట్ టీచర్ వై.దానమయ్య లు మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం-2026 లో, మన మండల ఎస్సై- పి.తిరుపాలు పర్యవేక్షణలో మండల ప్రజలందరూ ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకుండా, వర్గ బేధాలకు పోకుండా, చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, మంచి పౌరులుగా రాజకీయాలకు అతీతంగా, కుల మతాల అతీతంగా స్నేహపూర్వకంగా మానవత్వంతో, సుఖ సంతోషాలతో అందరూ కలిసిమెలిసి జీవించాలని, అన్ని పండుగలు కూడా సంస్కృతి సాంప్రదాయాల ప్రకారం ఆనందంగా జరుపుకోవాలని, అందులో మేమందరం కూడా ఉండాలని ఆ దేవుని ప్రార్థిస్తూ, ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మండల ప్రజలందరికీ మరియు రాష్ట్ర ప్రజలందరికీ పేరుపేరునా నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కోడి పందెం స్తావరాలపై పోలీసుల దాడి

తిరుపతి జిల్లా స్టేట్ బ్యూరో కృష్ణమోహన్ దొరవారి సత్రం(శుభోదయం న్యూస్):



సంక్రాంతి పండుగ వేళ కోడిపందాల జూదరులు వేగం పెంచారు,పలు గ్రామాల్లో పోలీసుల కళ్లుగప్పి, విచ్చలవిడిగా కోడి పందాలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో తిరుపతి జిల్లా దొరవారి సత్రం మండల పరిధిలోని నెల్లూరు పల్లి, కొత్తపాలెం గ్రామ శివారు ప్రాంతంలో కొంతమంది, కోడి పందాలు నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు పోలీసులు దాడులు చేసారు. దొరవారి సత్రం మండల యస్సై అజయ్ కుమార్ తన సిబ్బందితో కలసి దాడి చేసి, నలుగురు జూదరులను, అదేవిదంగా 5బైక్ లు, 4 పందెం కోళ్లు, 3100/- నగదును, స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా యస్సై అజయ్ కుమార్ మాట్లాడుతూ, కోడి పందాలు నిర్వహిస్తున్నారన్న పక్కా సమాచారం తో, దాడి చేసి పట్టుకోవడం జరిగిందన్నారు. వీరిపై గేమింగ్ యాక్ట్ క్రింద కేసులు నమోదు చేసి, కోర్టుకు హాజరు పరచడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహిస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఆయనతో పాటు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.